మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
ఆదివారం
23-07-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 198
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

శ్రావణ మాసం, ఆదివారం, తిథి : పంచమి ఉ.11.45 వరకు, నక్షత్రం: ఉత్తరఫల్గుని, మ : 07.47 వరకు, వర్జ్యం: తె.05.02-06.47 వరకు, దుర్ముహూర్తం: సా.05.05-05.57 వరకు, రాహుకాలం: మ.05.12-06.48 వరకు

ప్రత్యక్ష సాక్షి లేకపోతే.. నేరానికి గల కారణమే కీలకం

హత్య కేసులో సుప్రీం కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, జూలై 22 : 2008 నాటి హత్య కేసులో దోషిగా తేలిన వ్యక్తిని నిర్దోషిగా ప్రకటిస్తూ.. ఓ నేరాన్ని రుజువు చేయడానికి ప్రత్యక్ష సాక్షులు ఉన్నప్పుడు.. ఘటనకు గల కారణాన్ని నిరూపించాల్సిన అవసరం లేదని, ప్రత్యక్ష సాక్షి లేనప్పుడు మాత్రం నేరానికి ప్రేరేపించిన కారణం కీలకంగా మారుతుందని సుప్రీంకోర్టు పేర్కొంది. పిటిషనర్‌కు, మతుడికి మధ్య ఎలాంటి శత్రుత్వం లేదని సాక్షులందరూ పేర్కొన్నారని న్యాయమూర్తులు జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ అహ్సానుద్దీన్ అమానుల్లాలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. 2008లో ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఓ వ్యక్తి తన మేనల్లుడిని హత్య చేశారంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. విధులు ముగించుకుని ఇంటికి వస్తుండగా తన మేనల్లుడిని అతడి స్నేహితుడు దాడి చేసి హత్య చేశాడని, తాను ఘటనాస్థలానికి వెళ్లేసరికి నిందితుడు పారిపోయాడని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు దర్యాప్తు చేపట్టగా ఘటనాస్థలంలో ఆయుధం దొరికింది. కేసు నమోదు చేసిన పోలీసులు మతుడి స్నేహితుడిని అరెస్టు చేశారు. ఆ తర్వాత విచారణ చేపట్టిన ఛత్తీస్‌గఢ్ హైకోర్టు అతడిని దోషిగా తేల్చి యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. ఈ తీర్పును ..మిగతా 2లో

రేపు పార్లమెంటు గాంధీ విగ్రహం వద్ద విపక్ష ఎంపిల ధర్నా

న్యూఢిల్లీ, జూలై 22 : మణిపూర్ ఘటనపై చర్చ జరపడంపై పార్లమెంటులో ప్రతిష్టంభన కొనసాగుతున్న తరుణంలో దీనిపై ప్రధాని నరేంద్ర మోడీ ఉభయ సభల్లో ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తూ వివిధ ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎంపిలు సోమవారం పార్లమెంటు ఆవరణలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. కాగా 'ఇండియా' కూటమిగా ఏర్పడిన వివిధ ప్రతిపక్ష పార్టీల నేతలు రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే చాంబర్లో సమావేశమై ఈ అంశంపై పార్లమెంటులో అనుసరించాల్సిన వ్యూహం గురించి చర్చిస్తారని సంబంధిత వర్గాలు తెలిపారు. సోమవారం ఉదయం పది గంటలకు జరిగే ఈ సమావేశం అనంతరం ఉభయ సభల్లోకి వెళ్లడానికి ముందు ప్రతిపక్ష పార్టీలకు చెందిన నేతలు గాంధీజీ విగ్రహం వద్ద ధర్నా చేస్తారని ఆ వర్గాలు తెలిపాయి.

అప్పుల ఊబిలో పాకిస్తాన్

రెండు రోజుల పాటు పెట్రోల్ బంకుల మూసివేత

కరాచి, జూలై 22 : ఆర్థిక సంక్షోభానికి తాజా అడ్రస్‌గా మారింది పాకిస్తాన్.. ఆర్థిక సంక్షోభం అంటే.. ఒక దేశం పూర్తిగా అప్పుల ఊబి లో కూరుకుపోయి, దేశ ప్రజలకు అవసరమైన నిత్యవసరాలను కూడా దిగుమతి చేసుకోలేని పరిస్థితులకు చేరుకోవడం.. దాంతో మనం తినే, వినియోగించే అత్యవసరాల ధరలన్నీ కొండెక్కి కూర్చుంటాయి. పాకిస్తాన్‌లో ఇప్పుడు ఇదే జరుగుతోంది. రోజులు గడిచేకొద్ది పాకిస్తాన్ అప్పుల ఊబిలో మరింతగా కూరుకుపోతోంది. అయితే, తాజాగా పెట్రోల్ బంకులను రెండు రోజుల పాటు (జులై 22 నుంచి జులై 24 వరకు) బంద్ చేస్తున్నట్లు పాకిస్తాన్ పెట్రోల్ డీలర్ల సంఘం తెలిపింది. పాకిస్తాన్ దేశం గత కొన్నాళ్ళుగా తీవ్ర ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతుంది. ఒక్కసారిగా ద్రవ్యోల్బణం రేటు పెరిగిపోవడంతో పాకిస్థాన్ కరెన్సీ విలువ రోజురోజుకు దారుణంగా ..మిగతా 2లో

ఉత్తరాదిన వర్ష బీభత్సం

నదిలో చిక్కుకున్న బస్సు
జేసీబీ సాయంతో యాత్రికులను రక్షించిన అధికారులు

2

రూ.2 కోట్లు చెల్లించాలి

పరువు నష్టం కేసులో తరుణ్ తేజ్‌పాల్‌కు ఎదురుదెబ్బ

2

దేశవ్యాప్తంగా రోజ్‌గార్ మేళా

మరో 70వేలకు మందికి పైగా వర్చువల్‌గా
నియామక పత్రాలను అందజేసిన ప్రధాని మోదీ
వచ్చే 25 ఏళ్లు భారత్‌కు చాలా ముఖ్యమైనవి
ప్రపంచంలో మూడో ఆర్థిక దేశంగా మారనున్న భారత్
'స్కామ్'లతో బ్యాంకింగ్ రంగాన్ని నాశనంచేసిన యూపీఏ
ప్రధాని నరేంద్ర మోడీ కీలకవ్యాఖ్యలు
వర్చువల్‌గా యువతకు ప్రధాని జాబ్‌లెటర్ అందజేత

న్యూఢిల్లీ, జూలై 22 (మనం న్యూస్):

ప్రపంచంలోని మూడో ఆర్థిక దేశంగా భారత్ మారనుందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. దేశవ్యాప్తంగా 'రోజ్‌గార్ మేళా' సందర్భంగా 70,000 మంది యువతకు ప్రధాని జాబ్ లెటర్‌లను వర్చువల్‌గా అందజేశారు. ప్రధాని నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కొత్తగా చేరిన వారికి 70,000 మందికి పైగా అపాయింట్‌మెంట్ లెటర్‌లను ఈరోజు పంపిణీ చేశారు. కొత్తగా నియమితులైన వారిని ఉద్దేశించి ప్రధాని ప్రసంగించారు. ఆజాదీ కా అమత్ మహోత్సవ్ సందర్భంగా దేశం అభివద్ధి పథంలో పయనిస్తున్న వేళ, ప్రభుత్వోద్యోగిగా పనిచేసే అవకాశం రావడం గొప్ప గౌరవమని, భారత్‌ను అభివద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు ఈ దేశ ప్రజలు తీర్మానం చేశారని అన్నారు. వచ్చే 25 ఏళ్లు భారత్‌కు చాలా ముఖ్యమైనవని ప్రధాని అన్నారు. మరికొన్ని సంవత్సరాలలో, భారతదేశం ప్రపంచంలోని మొదటి మూడు ఆర్థిక వ్యవస్థలలోకి వస్తుందని ప్రతి నిపుణుడు చెబుతున్నాడు. దీని అర్థం ఉపాధి అవకాశాలు మరియు పౌరుల తలసరి ఆదాయం పెరుగుతుందని ప్రధాని మోదీ తెలిపారు. గత ప్రభుత్వంపై విరుచుకుపడిన ప్రధాని మోదీ వారి హయాంలో బ్యాంకింగ్ రంగం భారీ విధ్వంసానికి గురైందన్నారు. 'బ్యాంకింగ్ రంగం అత్యంత పటిష్టంగా భావించే దేశాల్లో నేడు భారత్ ఒకటి. కానీ 9 ఏళ్ల కిందటి పరిస్థితి ఇది కాదు.. గత ప్రభుత్వ హయాంలో మన బ్యాంకింగ్ రంగం భారీ విధ్వంసాన్ని చవిచూసింది. నేడు డిజిటల్ లావాదేవీలు చేయగలుగుతున్నాం. కానీ 9 ఏళ్ల క్రితం 140 కోట్ల మందికి ఫోన్ బ్యాంకింగ్ ఉండేది కాదని మోదీ అన్నారు. దేశవ్యాప్తంగా 44 ప్రాంతాల్లో ..మిగతా 2లో

కార్మికులలో స్కిల్స్ పెంచాలి

జీ20 ఉపాధి, కార్మిక మంత్రుల సమావేశంలో ప్రధాని
పిలుపు టెక్నాలజీ యుగానికి అనుకూలంగా
వర్క్‌ఫోర్స్‌ను సిద్ధం చేయాలని సూచన

2

విద్యను సమాజ హితం కోసం వినియోగించాలి

నేటి యువత రేపటి దేశం,
యువత కంటే గొప్ప శక్తి లేదు
విద్యార్థులకు గవర్నర్ అబ్దుల్ నజీర్ పిలుపు
సక్సెస్ అనేది యాక్సిడెంట్ కాదు
కష్టపడితేనే వచ్చేది
వెటర్నరీ వర్సిటీ స్నాతకోత్సవంలో గవర్నర్

తిరుపతిటౌన్, జూలై 22, మనం న్యూస్: నేటి యువత రేపటి దేశమని కంటే గొప్ప శక్తి లేదని భారతదేశం ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో యువతను కలిగి ఉందని అభివృద్ధి చెందుతున్న దానికి యువత అమూల్య సంపదని భవిష్యత్తును మార్చే శక్తి వీరికి ఉందని దేశాభివృద్ధిలో భాగం కావాలని శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ కులపతి మరియు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ పిలుపునిచ్చారు. శనివారం ఉదయం స్థానిక శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ 12వ స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ కులపతి హోదాలో పాల్గొనగా ముఖ్యఅతిథిగా కేరళ వెటర్నరీ అండ్ యానిమల్ సైన్సెస్ యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ ప్రొ.ఎం.ఆర్. శశీంద్రనాథ్ పాల్గొనగా కాన్వకేషన్ రిపోర్టును శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్.వి.పద్మనాభ రెడ్డి సమర్పించారు. రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ 12వ స్నాతకోత్సవంలో పాల్గొనడం సంతోషమని ,కాన్వకేషన్ అనేది విశ్వవిద్యాలయంలో అకడమిక్ ఈవెంట్లో ఒక భాగం, విద్యార్థుల మేధోపరమైన మరియు విద్యాపరమైన అన్వేషణను మరియు వారి వృత్తిపరమైన విజయాలను కుటుంబం, స్నేహితులు మరియు శ్రేయోభిలాషులతో జరుపుకోవడానికి ఇది ఒక చిరస్మరణీయ వేదికని ..మిగతా 6లో

కాటన్ బ్యారేజీ వద్ద వరద ఉధృతి

అమరావతి, జూలై 22 (మనం న్యూస్): ఎగువ ప్రాంతాలతో పాటు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు దంచికొడుతున్నాయి.. కాస్త తెరపి ఇచ్చినా.. ఐఎండీ అంచనాల ప్రకారం ఎగువ ఉన్న గోదావరి పరివాహక రాష్ట్రాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డా.బి.ఆర్ అంబేద్కర్ తెలిపారు. శనివారం రాత్రి 9 గంటలకు భద్రాచలం వద్ద నీటిమట్టం 41.4 అడుగులు ఉందని ధవళేశ్వరం బ్యారేజి వద్ద ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 8.41 లక్షల క్యూసెక్కులు ఉందని తెలిపారు. రేపటి నుంచి ధవళేశ్వరం వద్ద వరద పెరిగే అవకాశం ఉందని వెల్లడించారు.. కాటన్ బ్యారేజి వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక ..మిగతా 2లో

మంచిమాట

అడ్డంకులకు
కృంగిపోయేవారికి
ఎప్పుడూ అపజయమే
వరిస్తుంది. విజయం
లభించాలంటే వాటినే
అనుభవాలుగా మార్చాలి.

శుభోదయం

నేటి నుంచి జోనల్ సమావేశాలు

బీజేపీ చీఫ్ పురంధేశ్వరి కీలక నిర్ణయం..
సమావేశాలు ముగిశాక కొత్త కమిటీలు ఏర్పాటు

అమరావతి, జూలై 22 (మనం న్యూస్): భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన కేంద్ర మాజీ మంత్రి దగ్గుబాటి పురంధేశ్వరి.. ఇక, పనిలోకి దిగిపోయారు.. బాధ్యతలు స్వీకరించిన రోజే ఏపీ ప్రభుత్వం, సీఎం వైఎస్ జగన్‌పై విరుచుకుపడ్డా ఆమె.. మరోవైపు పార్టీ పటిష్టతపై ఫోకస్ పెట్టారు.. అందులో భాగంగా రేపటి నుంచి బీజేపీ జోనల్ సమావేశాలు ఏర్పాటు చేస్తోంది.. జోనల్ సమావేశాలకు బీజేపీ ఏపీ చీఫ్ పురంధేశ్వరి హాజరుకానున్నారు.. పార్టీలో కొత్త కమిటీల రూపకల్పన ముందు జోనల్ సమావేశాలను నిర్వహించాలని నిర్ణయానికి ..మిగతా 2లో

బైజూస్ ఒప్పందం బయటపెట్టండి

కాంట్రాక్ట్ ఎలా ఇచ్చారో చెప్పండి
మెగా డిఎస్సీ ఎందుకు నిర్వహించలేదు
ప్రభుత్వంపై పవన్ కళ్యాణ్ ట్వీట్

అమరావతి, జూలై 22 (మనం న్యూస్): వైసీపీ ప్రభుత్వంపై పవన్ కల్యాణ్ మరో అంశంపై గురి పెట్టారు. బైజూస్ సంస్థతో చేసుకున్న ఒప్పందం విషయంలో సూటిగా కొన్ని ప్రశ్నలు సంధించారు. వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి మెగాడీఎస్సీని ప్రకటించలేదని.. ఒక్కరంటే ఒక్క టీచర్ నూ రిక్రూట్ చేయలేదన్నారు. కానీ తీవ్ర నష్టాల్లో ఉన్న ఓ స్టార్టప్‌కు మాత్రం వందల కోట్లు కాంట్రాక్టులు ఇచ్చారన్నారు. బైజూస్‌కు కాంట్రాక్టులు ఇచ్చే విషయంలో ..మిగతా 6లో

బాబు రాజధాని అనే ఒక భ్రమను సృష్టించారు

సంపన్న వర్గాలు మాత్రమే ఉండాలనేది వారి కల
కేంద్రం ఒప్పుకోకున్నా ఆ భారం భరించడానికి ప్రభుత్వం సిద్ధం: సజ్జల

2

భారతి నాకు ఫోన్ చేశారు



ఎక్కువ సమయం
తీసుకోను అంటూ భారతి
మా ఇంటికి వచ్చేశారు
ఆ సమయంలో భారతి
ఆందోళనగా కనిపించారు
సజ్జల రామకృష్ణారెడ్డితో
టచ్‌లో ఉండాలని
భారతి చెప్పారు
సీబీఐ వాంగ్మూలంలో
వివేకా కుమార్తె
సునీత వెల్లడి

2

ప్రత్యక్ష సాక్షి లేకపోతే.. నేరానికి గల కారణమే కీలకం

(మొదటిపేజీ తరువాయి)

సవాల్ చేస్తూ నిందితుడు సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. ద్విసభ్య ధర్మాసనం శనివారం విచారణ చేపట్టింది. ఈ కేసులో మతుడి మేనమామ వాంగ్మూలం నమ్మదగినది కాదని, అది నేరారోపణకు ఆధారం కాదని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. ''ఈ కేసులో నేరాన్ని చూసిన ప్రత్యక్ష సాక్షులు ఎవరూ లేరని.. సాధారణంగా ప్రత్యక్ష సాక్షులు ఉన్నప్పుడు నేరానికి గల కారణాన్ని నిరూపించాల్సిన అవసరం లేదు. కానీ, ఈ కేసులో ప్రత్యక్ష సాక్షులు లేనందున ఘటనకు ప్రేరేపించిన కారణం కీలకంగా మారుతుంది. దాన్ని ప్రాసిక్యూషన్ నిరూపించాలి. ఇక, మతుడికి, నిందితుడికి మధ్య ఎలాంటి శత్రుత్వం లేదని సాక్షులు చెప్పారు.'' అని ద్విసభ్య ధర్మాసనం పేర్కొంది. పోస్టుమార్టం నివేదికలో ఘటన జరిగిన ప్రదేశంలో దొరికిన ఆయుధం కారణంగా అతడు చనిపోలేదని తేలినట్లు ధర్మాసనం స్పష్టం చేసింది. నిందితుడు ఏ కారణం లేకుండా తన స్నేహితుడిని ఎందుకు చంపుతాడన్నది ప్రాసిక్యూషన్ రుజువు చేయలేదని కోర్టు వెల్లడించింది. ఈ నేపథ్యంలో సరైన సాక్ష్యాధారాలు లేని కారణంగా ఈ కేసులో నిందితుడిని నిర్దోషిగా ప్రకటిస్తున్నట్లు సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం తీర్పు చెప్పింది.

రూ.2 కోట్లు చెల్లించాలి

న్యూఢిల్లీ, జూలై 22 : పరువు నష్టం కేసులో తెహల్కా పత్రిక మాజీ ఎడిటర్ ఇన్ చీఫ్ తరుణ్ తేజాజ్‌పాల్‌కు కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో తెహల్కా పత్రిక, తరుణ్ తేజ్పాల్తో పాటు మరో ఇద్దరు పాత్రికేయులు రెండు కోట్ల రూపాయలు చెల్లించాలంటూ ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది. 2002లో మేజర్ జనరల్ ఎంఎస్ అహ్లూవాలియా ఈ పరువు నష్టం కేసు వేశారు. రక్షణరంగానికి సంబంధించి కొనుగోలు ఒప్పందాల్లో అహ్లూవాలియా మధ్యవర్తిగా వ్యవహరించి అవినీతికి పాల్పడ్డారంటూ 2001లో తెహల్కా పత్రిక ఓ కథనాన్ని ప్రచురించింది. ఈ కేసుకు సంబంధించి వాదనలు విన్న కోర్టు.. రూ. రెండు కోట్లు చెల్లించాలని ఆదేశించింది. అలాగే ఈ తీవ్రస్థాయి అవినీతి ఆరోపణలతో అహ్లూవాలియా ప్రతిష్ఠ దారుణంగా దెబ్బతిన్నదని వ్యాఖ్యానించింది. ఆయనపై వచ్చిన వార్తలు తప్పని తేలినప్పటికీ.. ఆయన అనుభవించిన వేదనను మాత్రం నయం చేయలేవంటూ పేర్కొంది.

ఉత్తరాదిలో వరదల బీభత్సం

బిజ్నోర్, జూలై 22 (మనం న్యూస్): ఉత్తరాదిలో వరదల బీభత్సం కొనసాగుతోంది. జమ్ముకశ్మీర్ నుంచి మొదలుపెడితే యూపీ వరకు నదులు ఉప్పొంగుతున్నాయి. తాజాగా ఉత్తరప్రదేశ్‌లోని బిజ్నోర్ దగ్గర నదీ ప్రవాహంలో ఓ బస్సు చిక్కుకుంది. అందులోని ప్రయాణికులు ప్రాణభయంతో వణికిపోయారు. వెంటనే సహాయక సిబ్బంది అక్కడికి చేరుకున్నారు. కోటావళి నదిలో చిక్కుకున్న యాత్రికులను జేసీబీల సాయంతో బయటకు తీసుకొచ్చారు. బస్సులో 50 మంది ప్రయాణికులు ఉన్నారు. వాళ్లను చాలా చాకచక్యంగా రక్షించారు అధికారులు. యూపీకి చెందిన భక్తులు ఛార్‌ధామ్ యాత్రకు వెళ్తుండగా నదీప్రవాహంలో వాళ్ల బస్సు చిక్కుకుంది. కోటావళి నది ప్రమాదస్థాయిని దాటి ప్రవహిస్తోంది. అయితే డ్రైవర్‌కు ఆ సమాచార లేకపోవడంతో ముందుకెళ్లాడు. యూపీలో గంగానదితో పాటు ఉపనదులు ప్రమాదస్థాయిని దాటి ప్రవహిస్తున్నాయి. చాలా చోట్లు రోడ్లు ధ్వంసం కావడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఉత్తరప్రదేశ్‌లోని బిజ్నోర్‌లో కొత్వాలి నది నీటిమట్టం గణనీయంగా పెరిగింది. దీంతో నది నీరు హరిద్వార్ రోడ్డుపైకి చేరింది. హరిద్వార్ రోడ్డుపైకి నీరు రావడంతో రోడ్డు మార్గం బస్సు అందులో ఇరుక్కుపోయింది. డ్రైవర్ నీటిని ఊహించలేక బస్సును ముందుకు బయటకు తీసుకొచ్చేందుకు ప్రయత్నించాడు. అదే సమయంలో వరద ప్రవాహంలో బస్సు ఇరుక్కుపోయింది. దీంతో బస్సులోని ప్రయాణికుల్లో తోపులాట జరిగింది. విషయం తెలుసుకున్న యూపీ అధికారులు సహాయక చర్యల కోసం రంగంలోకి దిగారు. బ్రిడ్జి పైన క్రేన్‌ను అమర్చి బస్సు బోల్తా పడకుండా ఆపేందుకు ప్రయత్నాలు చేశారు. ప్రాణాపాయ స్థితిలో చిక్కుకున్న ప్రయాణికులను కాపాడేందుకు మండవాలి పోలీస్‌స్టేషన్ పోలీసులు, పోలీసు యంత్రాంగం రంగంలోకి దిగాయి. ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్ మరియు బిజ్నోర్‌కు చెందిన రెస్క్యూ టీమ్ ప్రయాణికులందరినీ సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. ఉత్తరాఖండ్ హరిద్వార్, ఉత్తరప్రదేశ్‌లోని బిజ్నోర్ రెస్క్యూ టీం సగానికి పైగా ప్రయాణికులను సురక్షితంగా బయటకు తీశారు. ప్రయాణికులందరినీ అధికారులు జేసీబీ యంత్రం ద్వారా బయటకు తీశారు. ఈ ప్రమాదంలో ప్రయాణికులెవరికీ ఎలాంటి గాయాలు కాలేదని అధికారులు తెలిపారు. జేసీబీ యంత్రం ద్వారా ప్రయాణికులందరినీ సురక్షితంగా బయటకు తీసుకొచ్చినట్లుగా వెల్లడించారు. ఈ ప్రమాదంలో ప్రయాణికులెవరికీ ప్రాణనష్టం జరిగిందన్న వెల్లడించారు.

బెంగాల్లోనూ మణిపూర్ తరహా ఘటన!

- కొట్టిపారేసిన తృణమూల్ కాంగ్రెస్

కోల్‌కతా: మణిపూర్లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటనను మరువకముందే పశ్చిమ బెంగాల్లోనూ అలాంటి ఘటనే తాజాగా వెలుగులోకి వచ్చింది. దొంగతనానికి పాల్పడ్డారనే నెపంతో ఇద్దరు మహిళలను అర్ధనగ్నంగా చేసి కొందరు మహిళలు తీవ్రంగా కొట్టినట్లుగా ఉన్న సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీంతో బిజెపి, తృణమూల్ కాంగ్రెస్ల మధ్య మాటలయుద్ధం మరింత ముదిరింది.పశ్చిమ బెంగాల్లోని మాల్డా జిల్లాలో మూడు, నాలుగు రోజుల క్రితం కొంతమంది మహిళా వ్యాపారులు ఇద్దరు మహిళలను పట్టుకున్నారు. వీరిద్దరూ దొంగతనం చేస్తున్నారని ఆరోపిస్తూ వారి శరీరం పైభాగంలో ఉన్న దుస్తులను తొలగించి కొట్టారు. అయితే వ్యాపారులు కానీ, బాధిత మహిళలు కానీ పోలీసులకు ఈ విషయంపై ఎలాంటి ఫిర్యాదు చేయలేదు. కాగా ఈ వీడియో తమ దృష్టిలోకి పడిన తర్వాత మాత్రమే ఈ సంఘటన గురించి తమకు తెలిసిందని పోలీసులు చెబుతున్నారు. బాధితులు పారిపోగా వారిని పట్టుకున్న వారు కూడా ఫిర్యాదు చేయడానికి ఇష్టపడడం లేదని తెలిపారు. ఈ ఘటన ఇటీవలే పకుహాట్ ప్రాంతంలో జరిగినట్లు చెప్పారు. దీనిపై దర్యాప్తు చేస్తున్నామని, తగిన చర్య తీసుకుంటామని తెలిపారు. కాగా శనివారం మీడియా సమావేశంలో ఈ వీడియోను చూపించిన బిజెపి ఐటి సెల్ చీఫ్ అమిత్ మాలవీయ రాష్ట్రంలో భయోత్పాతం కొనసాగుతుందని ఆరోపించారు. మాల్డాలోని బమన్గోలా పోలీసు స్టేషన్ పరిధిలో ఇద్దరు గిరిజన మహిళలను వివస్త్రలను చేసి నిర్దయగా హింసించి, కొట్టారని ఆరోపించారు. పకుహాట్ ఏరియాలో ఈ నెల 19న ఈ ఘటన జరిగిందని ఆయన చెప్పారు. బాధిత మహిళలు సాంఘికంగా అణగారిన వర్గానికి చెందిన వారని,పిచ్చిపట్టిన మూక ఆ మహిళల రక్తం తాగడానికి తహతహలాడిందని మండిపడ్డారు.

దేశవ్యాప్తంగా రోజ్‌గార్ మేళా

(మొదటిపేజీ తరువాయి)

రోజ్‌గర్ మేళా జరిగింది. ఈ చొరవకు మద్దతుగా కేంద్ర ప్రభుత్వ శాఖలతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాంతాల్లో రిక్రూట్‌మెంట్‌లు జరుగుతున్నాయి. దేశవ్యాప్తంగా ఎంపిక చేయబడిన కొత్త రిక్రూట్‌మెంట్‌లు, రెవెన్యూ శాఖ, ఆర్థిక సేవల విభాగం, పోస్టల శాఖ, పాఠశాల విద్యా శాఖ, ఉన్నత విద్యా శాఖ, రక్షణ మంత్రిత్వ శాఖ, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు, జలవనరుల శాఖ, ట్రాన్స్ పోర్ట్, రె మంత్రిత్వ శాఖతో సహా వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాల్లో యువత ప్రభుత్వ ఉద్యోగంలో చేరనున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గత యూపీఏ ప్రభుత్వంపై మళ్లీ విరుచుకుపడ్డారు. యూపీఏ ప్రభుత్వం స్కామ్‌లతో బ్యాంకింగ్ రంగాన్ని నాశనం చేసిందంటూ ఫైర్ అయ్యారు.గతంలో వెన్ను విరిచిన బ్యాంకింగ్ రంగాన్ని తాము పునరుద్ధరించి లాభాల బాట పట్టించామని పీఎం మోడీ తెలిపారు. కాంగ్రెస్ నేతత్వంలోని గత ప్రభుత్వం 'ఫోన్ బ్యాంకింగ్ స్కామ్' చేసిందని ఆరోపించారు. ఇది కొంతమందికి ప్రయోజనం కలిగించిందని, అయితే ఇది దేశ బ్యాంకింగ్ రంగానికి వెన్ను విరిచిందని పేర్కొన్నారు. అదే సమయంలో, బ్యాంకుల నుంచి పంపిణీ చేసిన రుణం తిరిగి రాలేదని.. ఇది ఆర్థిక వ్యవస్థకు ప్రాణాంతకంగా మారిందన్నారు.ఈ రోజు ప్రపంచంలో బ్యాంకింగ్ రంగం అత్యంత పటిష్టంగా ఉన్న దేశాలలో భారతదేశం ఒకటి అని ప్రధాని మోడీ గుర్తుచేశారు. 9 ఏళ్ల క్రితం ఈ పరిస్థితి లేదు. గత ప్రభుత్వంలో మన బ్యాంకింగ్ రంగం భారీగా నష్టపోయిందన్నారు. నేడు మన బ్యాంకింగ్ రంగం దేశంలోని 140 కోట్ల జనాభాకు డిజిటల్ లావాదేవీల సౌకర్యాలను అందించగల సామర్థ్యాన్ని కలిగి ఉందని పేర్కొన్నారు. 9 సంవత్సరాల క్రితం పరిస్థితులు.. ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా భిన్నంగా ఉన్నాయని పేర్కొన్నారు. కొంతమంది శక్తివంతమైన నాయకులు.. కుటుంబాలకు ఇష్టమైన వారికి వేల కోట్ల రూపాయల రుణాలు ఇచ్చారని, ఆ రుణాలు ఎప్పటికీ తిరిగి చెల్లించరంటూ పేర్కొన్నారు. అనంతరం తమ ప్రభుత్వం, బ్యాంకుల నిర్వహణను బలోపేతం చేయడం, చిన్న బ్యాంకులను విలీనం చేయడం.. ఈ రంగానికి సహాయం చేయడానికి వత్తి నైపుణ్యాన్ని ప్రవేశపెట్టడం వంటి అనేక చర్యలను చేపట్టిందని మోదీ నొక్కి చెప్పారు. ప్రభుత్వ రంగ బ్యాంకులు అంతకుముందు వేల కోట్ల రూపాయల నష్టాలకు ప్రసిద్ధి చెందాయని, ఎన్పీఏ నష్టాల్లో ఉందని.. అయితే ఇప్పుడు అవి రికార్డు లాభాలకు ప్రసిద్ధి చెందాయని ప్రధాని చెప్పారు. 'ముద్ర' పథకం కింద పేదలు, అసంఘటిత రంగాలకు రుణాల ద్వారా సహాయం, మహిళా స్వయం సహాయక బందాలను ఆదుకోవడం లాంటివి చేస్తున్నామని.. బ్యాంకింగ్ రంగ ఉద్యోగులు కష్టపడి, ప్రజలకు సేవ చేయడానికి, వివిధ ప్రభుత్వ పథకాలను అమలు చేయడానికి నిబద్ధతతో ఉన్నారని కొనియాడారు. ప్రపంచ విశ్వాసానికి, ఆకర్షణకు కేంద్రంగా భారత్ ఆవిర్భవించిందని, దీన్ని దేశం పూర్తిగా వినియోగించుకోవాలని మోదీ అన్నారు. వివిధ రంగాల్లో అవకాశాలు పెరుగుతున్నాయని, ముఖ్యంగా బ్యాంకింగ్ రంగంలో మరింత పెరుగుతుందని తెలిపారు.

కార్మికులలో స్కిల్స్ పెంచాలి

ఇండోర్:కొత్త టెక్నాలజీకి అనుగుణంగా కార్మికుల్లో స్కిల్స్ పెంచాలని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. శుక్రవారం మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో జరిగిన జీ20 కార్మిక, ఉపాధి మంత్రుల సమావేశంలో ప్రధాని ఆన్‌లైన్ ద్వారా మాట్లాడారు. ఆర్థికంగా, సామాజికంగా ఎదిగేందుకు ఉపాధి కీలకమని, ప్రస్తుతం ఉపాధి రంగంలో ప్రపంచవ్యాప్తంగా విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని గుర్తుచేశారు. టెక్నాలజీయే ఉపాధిని నిర్ణయిస్తోందని, అందుకు తగినట్లుగానే కార్మికులు కొత్తకొత్త స్కిల్స్‌ను పెంచుకోవాలని సూచించారు. కొత్త యుగం కార్మికులకు నైపుణ్యాలతో కూడిన కొత్త విధానాలు కావాలన్నారు.

నైపుణ్యాలు పెంచుతూనే ఉండాలి..

యువకులు స్కిల్స్ మరింతగా పెంచుకోవాలని మోదీ సూచించారు. రాబోయే రోజుల్లో స్కిల్లింగ్, రీ స్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్ శ్రామిక మంత్రాలుగా ఉండబోతున్నాయని అన్నారు. దేశంలో స్కిల్ ఇండియా మిషన్ ద్వారా ఇప్పటివరకు 1.25 కోట్ల మంది యువకులకు ట్రైనింగ్ ఇచ్చామని ఆయన గుర్తుచేశారు. ఏఐ, రోబోటిక్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, డ్రోన్ టెక్నాలజీ వంటివాటిపై తాము ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. ప్రపంచవ్యాప్తంగా వాటన్నింటినీ ఉపయోగించేలా మనమంతా వర్క్‌ఫోర్స్‌ను రెడీ చేయాలని మంత్రులకు సూచించారు. ఒక దేశం నైపుణ్యాలను, అభివృద్ధిని ఇతర దేశాలతో షేర్ చేసుకోవాలని కోరారు. ఇందులో జీ20 దేశాలు కీలక పాత్ర పోషించాలన్నారు. సాంకేతికతతో కూడిన లెక్కలేనన్ని స్టార్టప్‌లు ఇండియాలో ఉన్నాయని, అందులో ఇండోర్ కూడా ఒకటని మోదీ మెచ్చుకున్నారు.

భారతి నాకు ఫోన్ చేశారు

హైదరాబాద్, జూలై 22 (మనం న్యూస్): వైఎస్ వివేకా హత్య కేసులో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ కేసుకు సంబంధించి పలు కీలక సాక్షుల వాంగ్మూలాలను గత నెల 30న సీబీఐ అధికారులు కోర్టుకు సమర్పించిన విషయం తెలిసిందే. ఆ విషయాలు శుక్రవారం వెలుగులోకి వచ్చాయి. వివేకా కుమార్తె సునీత సీబీఐకి ఇచ్చిన వాంగ్మూలంలో పొందుపర్చిన కీలక అంశాలు తాజాగా బయటకు వచ్చాయి. ''ఇంటికొచ్చి కలుస్తానంటూ 2019 మార్చి 22న వైఎస్ భారతి నాకు ఫోన్ చేశారు. నేను కడప, సైబరాబాద్ కమిషనరేట్ వెళ్లాల్సి ఉందని భారతికి చెప్పా. 'ఎక్కువ సమయం తీసుకోను' అంటూ భారతి మా ఇంటికి వచ్చేశారు. ఆమెతో పాటు విజయమ్మ, వైఎస్ అనిల్‌రెడ్డి, సజ్జల రామకష్ణారెడ్డి రావడంతో నేను ఆశ్చర్యపోయాను. లిఫ్ట్ వద్దే నిలబడి భారతితో మాట్లాడా. ఆ సమయంలో భారతి ఆందోళనగా కనిపించారు. నాన్న మరణించాక తొలిసారి ఇంటికొచ్చినందుకు బాధగా ఉన్నారని అనుకున్నా. ఇకపై ఏం చేసినా సజ్జల రామకష్ణారెడ్డితో టచ్‌లో ఉండాలని భారతి చెప్పారు. మీడియాతో మాట్లాడాలని సజ్జల నాకు సూచించారు. సజ్జల ఆలోచన కొంత ఇబ్బందిగా అనిపించి నేరుగా మీడియాతో మాట్లాడకుండా ఒక వీడియో రికార్డు చేశా. నాన్న గది శుభ్రం చేసేటప్పుడు అక్కడే ఉన్న సీఐ శంకరయ్యపై ఫిర్యాదు చేస్తున్నట్లు వీడియో చేసి సజ్జలకు పంపించాను. వీడియో కాదు.. అంశానికి ముగింపు పలికేలా ప్రెస్‌మీట్ పెట్టాలని సజ్జల చెప్పారు. జగనన్నతో పాటు అవినాష్ పేరు కూడా ప్రస్తావించాలని సజ్జల సలహా ఇచ్చారు. నేను అప్పటివరకు అవినాష్ పేరు ఎక్కడా ప్రస్తావించలేదు. అవినాష్ పేరు ప్రస్తావించాలని సజ్జల చెప్పినప్పుడు కొంత సంకోచించా. అవినాష్ అభ్యర్థిత్వాన్ని మా నాన్న కోరుకోలేదని తెలుసు. రెండు కుటుంబాల మధ్య దశాబ్దాలుగా విభేదాలున్నాయి. సజ్జల సలహా మేరకు హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో ప్రెస్‌మీట్ పెట్టా. గదిని శుభ్రం చేయడంపై దర్యాప్తు చేయాలని మొదటినుంచీ అడుగుతున్నా. పొరపాటు జరిగిందని తెలుసు.. క్రిమినల్ మైండ్ ఎలా పనిచేస్తుందో అర్థం చేసుకోలేదు. జగనన్నను సీఎంగా చూడాలని నాన్న చాలా కష్టపడ్డారు. ఎవరో చేసిన పొరపాట్లవల్ల మళ్లీ జగన్ నష్టపోవాలా అని ఆలోచించా. మార్చురీ బయట ఉన్నప్పుడు ఓ ఫిర్యాదు రాసుకొచ్చి సంతకం చేయమన్నారు. ఆ ఫిర్యాదులో బీటెక్ రవి, ఇతర తెదేపా నేతలపై ఆరోపణలున్నాయి. వివేకా ఎన్నికల ప్రచారానికి తెదేపా నేతలు భయపడ్డారని అవినాష్ నాకు చెప్పారు. తెదేపా నేతలు మనసులో ఏదో పెట్టుకొని ఈ నేరానికి పాల్పడ్డారని అవినాష్ అన్నారు. ఆ ఫిర్యాదుపై నేను సంతకం చేయలేదు. 2019 జులైలో అవినాష్‌పై నాకు అసహనం మొదలైంది. మా కుమారుడికి ముందే తెలుసునని గజ్జల ఉదయ్‌కుమార్‌రెడ్డి తల్లి ఒకరితో చెప్పారు. మతి విషయం బయటకు రాకముందే కుమారుడికి తెలుసునని ఆమె చెప్పారు. అవినాష్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డికి ఉదయ్ ప్రధాన అనుచరుడు కాబట్టి ఆనుమానం వచ్చింది. భారతి, సజ్జల వాట్సప్ చాట్ స్క్రీన్‌షాట్‌లను సీబీఐకి ఇచ్చాను'' అని వాంగ్మూలంలో సునీత పేర్కొన్నట్లు సీబీఐ.. తన నివేదికలో తెలిపింది.

నేటి నుంచి జోనల్ సమావేశాలు

(మొదటిపేజీ తరువాయి)

వచ్చారు పురంధేశ్వరి.. జోనల్ సమావేశాలు ముగిశాక కొత్త కమిటీలు ఏర్పాటు చేసే సూచనలు కనిపిస్తున్నాయి.. రాయలసీమ జోనల్ సమావేశం ప్రొద్దుటూరులో నిర్వహించేందుకు సిద్ధమైంది బీజేపీ.. ఈ నెల 25వ తేదీన గుంటూరులో కోస్తాంధ్ర జోన్ సమావేశం జరగనుండగా.. 26వ తేదీన రాజమండ్రిలో గోదావరి జోన్ సమావేశం నిర్వహించనున్నారు.. ఇక, 27వ తేదీన విశాఖలో ఉత్తరాంధ్ర జోన్ సమావేశం నిర్వహించాలనే నిర్ణయానికి వచ్చారు.. కాగా, వైసీపీ ప్రభుత్వం అడ్డగోలుగా అప్పులు చేస్తోందని పురంధేశ్వరి ధ్వజమెత్తిన విషయం విదితమే.. కార్పొరేషన్ల పేరుతో తెచ్చిన అప్పులు.. కార్పొరేషన్లకు కేటాయించడం లేదన్న ఆమె.. పెద్ద ఎత్తున చేస్తున్న అప్పులకు వడ్డీలు కట్టడంతోనే రాష్ట్ర ఖజానా ఖాళీ అవుతుందని.. అప్పులు చేసి సంపద సృష్టించే ఒక్క నిర్మాణాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టడం లేదని విమర్శలు గుప్పించిన విషయం విదితమే. మరోవైపు.. పొత్తుల విషయం కేంద్ర నాయకత్వం చూసుకుంటుందన్నారు పురంధేశ్వరి.. సరైన సమయంలో సరైన నిర్ణయం బీజేపీ పెద్దలు తీసుకుంటారని చెప్పారు. ''జనసేన మా మిత్రపక్షం.. పవన్ కల్యాణ్తో ఫోన్లో మాట్లాడా.. త్వరలో అవకాశం బట్టి కూర్చుని మాట్లాడుకుంటాం అని ఏపీ బీజేపీ చీఫ్ వెల్లడించిన విషయం విదితమే.

వియత్నాం పర్యటనలో ఆర్థిక మంత్రి బుగ్గన

- పారిశ్రామికాభివృద్ధికి సంబంధించిన తోడ్పాటుపై ప్రధానంగా చర్చ



అమరావతి, జూలై 22 (మనం న్యూస్): రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి వియత్నాంలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన వియత్నాం ప్రభుత్వ ప్రణాళిక, పరిశ్రమల డిప్యూటీ మినిస్టర్ డో తాన్హ్ ట్రంగ్‌తో సమావేశమయ్యారు. ఇందులో వొకేషనల్ ట్రైనింగ్, పారిశ్రామికాభివృద్ధికి సంబంధించిన తోడ్పాటుపై ప్రధానంగా చర్చతో పాటు వియత్నాం నుంచి మరింత సహకారం దిశగా ఒక ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు కోసం చర్చించినట్లు తెలుస్తోంది. అనంతరం వియత్నాం ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ ప్రెసిడెంట్ ట్రాన్ కోక్ పుంగ్ను మంత్రి కలిశారు. వియత్నాంలోని అతి పెద్ద వస్త్ర తయారీ పరిశ్రమ 'గార్మో 10'ను సందర్శించారు. టెక్స్ టైల్ కంపెనీ, 'గార్మో 10' సహకారంతో వృత్తివిద్య కళాశాలల ఏర్పాటు, పెట్టుబడుల అవకాశాలపైనా చర్చించారు. వీటితో పాటు హానోయ్ టెక్స్ టైల్ అండ్ గార్మెంట్స్ యూనివర్శిటీని విజిట్ చేశారు. టెక్స్ టైల్ రంగంలోని సాంకేతికత, ఫ్యాషన్ శిక్షణలో సహకారానికి గల అవకాశాలపై అధ్యయనం చేశారు. ఇందులో నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్, నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎండీ డాక్టర్ వినోద్ కుమార్ తదితరులు హాజరయ్యారు. హానోయిలోని ఇండియా హౌస్లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళి అర్పించడంతో పాటు భారత రాయబారి సందీప్ ఆర్యాను కలిశారు.

బాబు రాజధాని అనే ఒక భ్రమను సృష్టించారు

అమరావతి, జూలై 22 (మనం న్యూస్): ఆర్ 5 జోన్లలో ఇళ్ల నిర్మాణాలకు కసరత్తు జరుగుతోంది.. ఆర్ 5 జోన్లలో ఇళ్ళ నిర్మాణాల పనుల పురోగతిని మంత్రులు జోగి రమేష్, మేరుగ నాగార్జున, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి పరిశీలించారు.. కృష్ణాయపాలెం లే అవుట్ పరిశీలించిన తర్వాత.. వెంకటాయ పాలెంలో సీఎం వైఎస్ జగన్ సభ ఏర్పాట్లపై కూడా ఆరా తీశారు.. అనంతరం సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ఏర్పాటు అన్నీ శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఇక్కడ జీవం లేదు.. చంద్రబాబు ఇక్కడ రాజధాని అనే ఒక భ్రమను సృష్టించారు.. టీడీపీ, వాళ్ల శక్తులు సృష్టించిన అడ్డంకులు అన్నీ అధిగమించుకుని వచ్చాం.. సంపన్న వర్గాలు మాత్రమే ఉండాలనే ఒక కల వారిది.. కానీ, 50 వేల కుటుంబాలకు ఇక్కడ నివాసం ఏర్పాటు చేస్తున్నాం అన్నారు. ఆరు నెలల్లో ఇళ్ళ పూర్తి చేయాలనే సంకల్పం.. ఇప్పుడు నిజమైన అర్థంలో జీవం తొణికిసలాడుతోందన్నారు.. ఇక్కడ ఉన్న రైతులు, కూలీలు చంద్రబాబు ప్రభుత్వ హయాంలోనే వలస వెళ్ళి పోయారు.. ఇప్పుడు ఉన్నది రైతుల ముసుగులో ఉన్న టీడీపీ నేతలు మాత్రమే నంటూ మండిపడ్డారు. కేంద్రానికి, ఏజెన్సీలకు లేఖలు రాస్తున్నారు.. ఇక్కడ పేదలు ఉండటానికి వీలు లేదని. కేంద్రం కనుక ఇళ్ళ నిర్మాణాలకు నిధులు ఇవ్వకపోతే రాష్ట్ర ప్రభుత్వమే కడుతుంది.. ఇది మా చిత్తశుద్ధి అని స్పష్టం చేశారు సజ్జల.. ఎవరు ఏమనుకున్నా ఆరు నెలల్లో ఇళ్ళ నిర్మాణాలు పూర్తి అవుతాయి.. అన్ని సౌకర్యాలతో ఏ ప్రభుత్వం ఇంత వరకు పేదలకు ఇలాంటి లే అవుట్లు వేయలేదు.. ఐదేళ్లలో ఇక్కడ ఉన్న వారందరూ కోటీశ్వరులు అవటం ఖాయం అని జోస్యం చెప్పారు.. ప్రజాధనం దుర్వినియోగం చేయటం లేదు.. పేదలకు ఇళ్ళు ఇవ్వటాన్ని ఎవరైనా ఎలా తప్పు పడతారా? మా ప్రశ్న ఒక్కటే.. ఇళ్ళ స్థలాలను ఎందుకు ఇస్తారు? మొక్కలు పెంచటానికా? చంద్రబాబు చెప్పినట్లు సమాధుల కోసమా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వమే బాధ్యత వహిస్తుంది.. చట్టంలోనే 5 శాతం పేదలకు ఇవ్వాలని ఉందన్నారు. సింగపూర్ సంస్థకు 3 వేల ఎకరాలను చంద్రబాబు ఇచ్చాడు.. అది బాగుందా? అని నిలదీశారు సజ్జల. తాము అధికారంలోకి వచ్చినప్పుడు ఈ ప్రాంతం జీవం ఏమీ లేదని.. త్వరలోనే ఇళ్ల నిర్మాణాలతో ఈ ప్రాంతంలో జీవం కన్పిస్తోందన్నారు. ఈ నెల 24న సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదగా రాజధాని ప్రాంతంలో ఇళ్ల పేదల నిర్మాణాలకి శంకుస్థాపన జరుగుతుందని చెప్పారు. ఆరు నెలలలో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని లక్ష్యంతో ఉన్నట్లు చెప్పారు. కొత్తగా 25 ఊర్లు ఈ ప్రాంతంలో రాబోతున్నాయన్నారు. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చేయాలని సీఎం జగన్ సంకల్పించారన్నారు. కేంద్రం ఒప్పుకోకపోయినా ఈ భారాన్ని భరించడానికి ఏపీ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఆరు నెలలలో ఊళ్లు వస్తాయి.. పాఠశాలలు, డిజిటల్ లైబ్రరీలు లాంటివి వస్తాయి.. ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా అన్ని సౌకర్యాలతో కొత్త ఊళ్లు రాబోతున్నాయని అన్నారు. పేదల నివాసానికి అనువుగా అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని సజ్జల తెలిపారు.

ఇది ప్రభుత్వ భూమి.. ప్రైవేటు సంస్థలకు ఇవ్వటం లేదు కదా? చంద్రబాబుకు కొన్ని ప్రాంతాల పట్ల ద్వేషం ఎందుకు.. కొన్ని వర్గాల పట్ల ద్వేషం ఎందుకు అంటూ చంద్రబాబును ప్రశ్నించారు మంత్రి మేరుగ నాగార్జున.. ముఖ్యమంత్రి పేద, బలహీన వర్గాల అభివృద్ధి కోసం తాపత్రయం పడుతున్న నేత.. ఎవరైనా దళితుల్లో పుట్టాలి అనుకుంటారా? అన్న వ్యక్తి చంద్రబాబు అని ఫైర్ అయ్యారు. ఇప్పుడు పేదలకు ఇళ్ళు ఇవ్వటాన్ని వ్యతిరేకించటం నీతి మాలిన వ్యవహారమని మండిపడ్డారు. ఈ ప్రాంతాన్ని రియల్ ఎస్టేట్ కోసం ఉపయోగించుకోవాలి అని చంద్రబాబు ఆలోచన చేశాడు.. అందుకే సీఎం జగన్ అన్ని వర్గాల పేదలకు ఇక్కడ ఇళ్ళు కట్టి ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు.. అంబేద్కర్, జ్యోతి రావు పూలే ఆలోచనలను ఆచరణలో చేసి చూపిస్తున్న వ్యక్తి జగన్.. ఈ ప్రాంతంలో దళితుల ఊర్లు వస్తున్నాయి అంటూ ఆనందం వ్యక్తం చేశారు మంత్రి నాగార్జు.

మరోవైపు.. పేదలకు, పెత్తందార్లకు మధ్య పోరాటం జరుగుతోందని వ్యాఖ్యానించారు మంత్రి జోగి రమేష్.. సామాజిక సమతుల్యత దెబ్బతింటుందని చెప్పిన వ్యక్తి చంద్రబాబు.. తమ సామాజిక వర్గం ఒక్కటే ఉండాలని కోర్టులకు వెళ్ళాడు అంటూ ఆరోపణలు గుప్పించారు. 50 వేల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నివాసం ఉండే ఒక చారిత్రక ఘట్టానికి ఎల్లుండి బీజం పడనుంది.. ఎక్కడైనా పేదలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని ప్రతిపక్షాలు పోరాటం చేస్తాయి.. ఇక్కడ ప్రభుత్వమే పేదల పక్షాన నిలబడి ఇళ్ళు ఇచ్చేందుకు పోరాటం చేస్తోందని.. ఒక దౌర్భాగ్య ప్రతిపక్షం

పూర్తయిన భవనాలు వెంటనే ప్రారంభోత్సవాలు చేయాలి

- పేద ప్రజల మంచి కోసం అధికారులు పనిచేయాలి
- జగనన్న లేఔట్ల ను సకాలంలో పూర్తి చేయాలి
- ఉప ముఖ్యమంత్రి కె. నారాయణ స్వామి

తిరుపతిటౌన్, జూలై 22, మనం న్యూస్: అన్ని శాఖల అధికారులు కలిసికట్టుగా పనిచేసి గూడూరు నియోజకవర్గం అభివృద్ధి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె. నారాయణస్వామి పేర్కొన్నారు. శనివారం ఉదయం స్థానిక జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నందు గూడూరు శాసన సభ్యులు వరప్రసాద్, జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణ రెడ్డి, జాయింట్ కలెక్టర్ డీ.కె. బాలాజీతో కలసి తిరుపతి జిల్లా, గూడూరు నియోజకవర్గంలో నీటిపారుదల శాఖ, పంచాయతీరాజ్ శాఖ ద్వారా నిర్మిస్తున్న ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాలు, వంతెనలు, పంచాయతీ రాజ్ రోడ్లు, ఆర్ బీ రోడ్లు, గృహ నిర్మాణం టిడ్కో గృహాలు, గడప గడపకు మన ప్రభుత్వం లో వచ్చిన పనులకు సంబంధించి అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా అధికారులు నియోజకవర్గ, మండల స్థాయి అధికారులు మున్సిపల్ కమిషనర్‌తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసికట్టుగా పనిచేసి గూడూరు నియోజకవర్గం అభివృద్ధి చేయాలన్నారు. పేద ప్రజల అభివృద్ధి కోసం అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయం చేసుకొని పని చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల అభివృద్ధి కోసం డిబిటి ద్వారా నేరుగా ఆర్థిక సాయం లబ్ధిదారులకు అందిస్తున్నారని తెలిపారు. ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్లోని స్పందన కార్యక్రమానికి మండల గ్రామ స్థాయిలో నుండి ప్రజల సమస్యలతో వస్తుంటారని, ఇక్కడ జిల్లా కలెక్టర్, జెసి గారు సంబంధిత శాఖ అధికారులకు సమస్యల పరిస్కారం కోసం పంపడం జరుగుతుందని, అలా జరగకుండా ఇకపై స్పందన కార్యక్రమానికి ఏ ఒక్క సమస్య అర్జీతో ప్రజలు జిల్లా స్పందన కార్యక్రమానికి రాకుండా చూడాలని, మండల, సచివాలయ స్థాయిలోనే ప్రజల సమస్యలను పరిష్కరించేలా సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులు చేసే మంచి పని తీరు వల్ల ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మంచి ఆలోచనతో ఎస్సీ ఎస్టీ గ్రామాలలో స్మశాన వాటికకు సంబంధించి భూమిని కేటాయించాలని రెవిన్యూ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, తహశీల్దార్లు పరిశీలించకుండా వీఆర్వోలుకు కేటాయించడంతో ఆలస్యం అవుతోందని, స్వయంగా తహశీల్దార్లు వెళ్లి స్మశాన వాటికకు సంబంధించిన భూములను గుర్తించి అవసరమైన ఎస్సి,ఎస్టీ కాలనీలకు చూపించాలన్నారు. చెరువులు ఆక్రమణకు గురవ ్రతున్నాయని వాటిని సర్వే చేయించి సరి హద్దులు చేయాలని దీనిపై జాయింట్ కలెక్టర్ చర్య తీసుకోవాలని సూచించారు.నియోజకవర్గ స్థాయిలో అభివృద్ధి పనులకు సంబంధించి అంచనాలు తయారు చేసి జిల్లా కలెక్టర్, ఇంచార్జి మంత్రి ద్వారా అనుమతి తీసుకొని తర్వాత ప్రభుత్వానికి ప్రతి పాదనలు పంపించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు శాఖ పరంగా సమస్యలు ఉంటే ఎమ్మెల్యే దృష్టి కి తీసుకొస్తే ఎమ్మెల్యే ప్రభుత్వంతో మాట్లాడి సమస్యల ను పరిష్కరించడం జరుగుతుందన్నారు.అధికారులు స్థానిక ఎమ్మెల్యేల తో సమన్వయం చేసుకొని పని చేయాలన్నారు. ఈ సమావేశంలో గూడూరు శాసనసభ్యులు వరప్రసాద్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి సిద్ధాంతాలను మహా పాదయాత్రలో గ్రామాలలోని సమస్యలను అవగాహన చేసుకొని సమస్యలను పరిస్కార దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి జిల్లా ఇంచార్జ్ మంత్రి, కలెక్టర్, జిల్లా అధికారులు మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. చాలా ముఖ్యమైన పనులకు సంబంధించి అంచనాలు తయారు చేసి కలెక్టర్, ఇంచార్జి మంత్రి అనుమతులు తీసుకొని ప్రభుత్వానికి పంపిస్తే వాటికి సంబంధించిన వివరాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొస్తే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అధికారులకు క్షేత్ర స్థాయిలో సమస్యలు ఉంటే ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకురావాలని వాటిని ఉన్నత స్థాయి అధికారులతో మాట్లాడి పరిష్కారం చేయడం జరుగుతుందని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ స్థాయిలో ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాల పనులు పూర్తయిన వాటిని ప్రారంభోత్సవం చేయడానికి సంబందిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవలన్నారు. జగనన్న లేఅవుట్ల ను త్వరగా పూర్తి చేసేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని, జగనన్న లేఔట్ల లో అన్ని రకాల సదుపాయాలు కల్పించడానికి, గృహ నిర్మాణ, పంచాయతీ రాజ్, విద్యుత్ శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. జగనన్న లేఔట్లకు సంబంధించి ఈ డిసెంబర్ నాటికల్లా పూర్తి చేయడం జరుగుతుందని గృహ నిర్మాణ శాఖ పిడి వివరించారు. గూడూరు నియోజకవర్గంలో భూమి లేని వారిని గుర్తించి వారికి అసైన్మెంట్ కమిటీ ద్వారా భూములు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని రెవిన్యూ శాఖ అధికారులకు సూచించారు. గూడూరు నియోజకవర్గంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా 446 పనులు గుర్తించడం జరిగిందని అందులో 106 పనులు పూర్తి చేయడం జరిగిందని సిపిఓ తెలిపారు. పీహెచ్సి భవనాలు పూర్తయిన వాటిని శాఖ అధికారులు స్వాధీనం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. గూడూరు పట్టణం పరిధిలో ఉన్న చెరువును తుడా సహకారంతో అభివృద్ధి చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా ఇంచార్జి మంత్రి, శాసన సభ్యులు, జిల్లా, మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిం దని, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇప్పటికే తిరుపతి జిల్లాలో చంద్రగిరి నియోజకవర్గం లో జరుగుతున్న అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగానే ఈరోజు గూడూరు నియోజకవర్గ అభివృద్ధి పనులపై సమావేశం నిర్వహించడం జరుగుతోందని, ఈ సమావేశంలో ఇంచార్జి మంత్రి, ఎమ్మెల్యే వారి సూచనల మేరకు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గూడూరు ఆర్‌డి ఓ.కిరణ్ కుమార్, డిఎఫ్ఓ సతీష్ రెడ్డి, సిపిఓ ప్రేమ్ చంద్ర, గృహ నిర్మాణ సంస్థ పిడి వెంకటేశ్వరరావు పంచాయతీ రాజ్ శాఖ ఎస్ ఈ శంకర్ నారాయణ, వివిధ శాఖల జిల్లా, మండల అధికారులు, గూడూరు మున్సిపల్ కమిష నర్ తదితరులు పాల్గొన్నారు.

విమర్శలు మానండి.. రాష్ట్రం అభివృద్ధి చేయండి

- మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్

కుప్పం, జూలై 22, మనం న్యూస్: కుప్పం పర్యటన సందర్భంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్సీ భరత్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై అనేక విమర్శలు చేసినారు కానీ ఉన్నాయావాస్తవాలు ఉన్నవి ప్రజలకు తెలియ చేయాలి సంబంధము లేకుండా విమర్శలు చేయడం బాధాకరంఅలాంటి విమర్శలు సమాధానం చెపుతున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుప్పం పర్యటనలో భాగంగా అభివృద్ధి జరగలేదు కేవలం చంద్రబాబు నాయుడు దొంగ ఓట్లులో కుప్పం నియోజకవర్గ స్థాయిలోను ఎమ్మెల్యే,ముఖ్యమంత్రి గెలుస్తూ రెండు లక్షల నుండి లక్షల కోట్ల రూపాయలు సంపాదించాడని కుప్పం ప్రజలకు ఏమి చేయలేదని మంత్రి పెద్ది రెడ్డి మరియు ఎమ్మెల్సీ భరత్ మాట్లాడడం విడ్డురంగా ఉందని కుప్పం నియోజకవర్గ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సతేంద్ర శేఖర్ అన్నారు కుప్పం నియోజకవర్గ ఓమారుముల నియోజకవర్గము కొన్ని వేల కోట్ల రూపాయల అభివృద్ధి చేసినారు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2014 నుండి 2019 వరకు 2500 కోట్ల కుప్పం నియోజకవర్గ స్థాయిలో ఖర్చు చేసినారు మంత్రి పెద్దిరెడ్డిమరియు ఎమ్మెల్సీ భరత్ కుప్పం నియోజకవర్గ అభివృద్ధి కి ఎన్ని వేల కోట్లు అప్పులు చేసినారని వారు పరిశీలన చేసుకోవాలి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి వాళ్ళ నియోజకవర్గ స్థాయిలోనుసొంత నియోజకవర్గంపుంగనూరులో కనీస అభివృద్ధి కార్యక్రమాలు మోస్తరు చేయలేక కుప్పం నియోజకవర్గ ను మేమే అభివృద్ధి చేసినాము అని చెపుతుంటే దయ్యాలు వేదాలు చెప్పి నట్టు ఉందని ఎమ్మెల్సీ భరత్ కూడా చంద్రబాబు నాయుడు కరోనా సమయంలో కుప్పం రాలేదు కరోనా సమయంలో ప్రజల్ని పట్టించుకోలేదు ప్రజల సుఖాలను తెలుసుకోలేదు నియోజకవర్గ స్థాయిలోను రాలేదని ఆసుపత్రిలోఉన్న ప్రజల పరిస్థితి పరిశీలించలేదు సదుపాయాలు చూడలేద ని మాట్లాడడం చాలా బాధాకరం ఉందనితెలుగుదేశం నాయకులు ప్రజలు కరోనా సమయంలో ప్రతి ఇంటిని పరిశీలించారు ప్రతి కుటుంబానికి సౌకర్యాలు కల్పించి అన్న క్యాంటీన్ ద్వారా భోజన సౌకర్యం నిత్యం కల్పించామని కరోనా ఉన్న కుటుంభాలకు వాళ్ళ ఇంటికే అన్నం ప్యాకెట్ల ద్వారా పంపిణీ చేశామని ప్రజలు అందుబాటులో నాయకులుప్రజలు ఉన్నారు తెలుగుదేశం పార్టీ నాయకులు చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో పని చేయడం జరిగింది అప్పుడు ప్రభుత్వ ఆసుపత్రిలో ఆక్సిజన్ ప్లాంట్ లేక ప్రజలుఇబ్బందులు పడుతుంటే ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున నిధులు మంజూరు చేశామని ఆ ఘనత చంద్రబాబు నాయుడు దే అని ప్రభుత్వ ఆసుపత్రిలో గాని, పీఈఎస్ మెడికల్ కాలేజీ యాజమాన్యం సలహాలతో టెలి కాన్ఫరెన్స్, జూమ్ యాప్ తో ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రతిరోజు బాధితులతో జూమ్ యాప్ తో అమెరికా డాక్టర్ సూచనలతో కుప్పం కరోనాబాధితులను కాపాడుకోగలిగారని మీరు పరిశీలించుకోవాలని అదేవిధంగా ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున కరోనా సంబంధించిన మందులు మాత్రలు కావలసినవన్నీ ఎన్టీఆర్ తరపున నియోజకవర్గ స్థాయిలో పంపిణీ చేశారు అన్ని రకాలలోను చంద్రబాబు నాయుడు ఆదుకున్నారని కుప్పం పర్యటనకు చంద్రబాబు నాయుడు రాలేదని కరోనా సమయంలో వీధి వీధి తిరగలేదని ప్రజలకు అందుబాటులో లేదని ఎమ్మెల్సీ భరత్ అనడం భరత్ మీ స్థాయి ఏంటి చంద్రబాబు నాయుడు స్థాయి ఏంటి చంద్రబాబు నాయుడు కరోనా సమయం కుప్పంకు వస్తే కొన్ని వేల మంది ఆయనతో పాటు ప్రజలు నాయకులు వస్తారు కరోనా విపరీతంగా పెరిగిపోతుందని మీకు తెలియదా అని అన్నారు కరోనా సమయంలోచంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా, పతిపక్ష నాయకుడిగా ఉన్నారని కుప్పం ఆయన వస్తే వేల మంది కార్యకర్తలు నాయకులు వస్తే ఎలా ఉంటుందని తెలీదా మీరు ఎప్పుడు వచ్చినారు 2014 ఎలక్షన్ ముందు మీరు లేరు ఎలక్షన్ సమయంలో మీ నాన్నగారు ఆసుపత్రిలో ఉన్నారని మీరూ 2019 కుప్పం నియోజకవర్గం వచ్చారు మీరు కుప్పం నియోజకవర్గము వచ్చి 5 సంవత్సరాలు కూడా కాలేదు గతంలో కుప్పం నియోజకవర్గ ఏ పరిస్థితుల్లో ఉందో ప్రస్తుత పరిస్థితులు ఎలా ఉంది మీకు తెలుసా ఈరోజు గ్రామ గ్రామాన గడప ,గడప వెళ్తున్నారు గ్రామాల్లో చంద్రబాబు నాయుడు అభివృద్ధి చేసింది మీకు కనపడ డం లేదా ఏ గ్రామం అయినా అభివృద్ధి చేయలేదా మీరు చూపించగలరా ప్రతి పంచాయతీలను అభివృద్ధి చేశారు ఏ గ్రామాల్లో వెళ్లిన పంచాయతీకి వెళ్లిన చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి కనబడుతుంది మీరు నియోజకవర్గ స్థాయిలోను ఏ గ్రామానికి పర్యటన కుపోయిన చంద్రబాబు చేసిన అభివృద్ధి కనబడుతుంది ఇక్కడే పుట్టి పెరిగిన ప్రజలను అడిగితే అభివృద్ధి ఎవరు చేశారు కుప్పం ఒకప్పుడు ఎలా ఉండేది ప్రస్తుతం ఎలా ఉంది అని తెలుస్తుందని కుప్పం అభివృద్ధి చేసింది ఎవరు అని అడిగితే చంద్రబాబే అనిచెబుతారని అన్నారు చంద్రబాబు అంటే కుప్పం ప్రజలకు దేవుడుఅని కుప్పం అంటే చంద్రబాబుకు ప్రాణమని తెలిపారుకుప్ప మున్సిపాలిటీ ఎలక్షన్ జరిగిందో ప్రజలకు తెలుసు రాష్ట్ర ప్రజలకు అందరికీ తెలుసు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మంత్రులను ప్రతి వార్డు ఇంచార్జి గా నియమించి అధికారులు బలాన్ని అడ్డం పెట్టుకొని టీడీపీ నాయకులను బెదిరించి భయభ్రాంతులు చేసి ఓట్లు వేసి గెలిచారు రాబోయే ఎలక్షన్ డిసెంబర్‌లో కానీ మార్చిలో కానీ పెట్టిన లక్ష ఓట్ల మెజార్టీతో చంద్రబాబు గెలిపిస్తారని ప్రజలు సిద్ధంగా ఉన్నారని మీరు చేసిన అరాచకాలు, దౌర్జన్యాలు, రౌడీయిజాలు, ప్రజలు ఓర్చుకోలేక 2024 లో మీకు ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు చంద్రబాబు రాష్ట్రం కోసం రెండున్నర లక్షల వేల కోట్ల అప్పు చేస్తే మీరు కూడా మూడు లక్షల వేల కోట్లు ,నాలుగు లక్షల వేల కోట్లు చేయండి అని చిన్న చిన్న పనులు చేసేసి మేమే కుప్పం నియోజకవర్గ అభివృద్ధి చేసేసినాము అంటే మేము ఒప్పు కోమని ఆంధ్ర ప్రదేశ్ లొనే అత్యధిక కార్యక్రమాలు చేసిన నియోజకవర్గమే కుప్పం చంద్రబాబును మాట్లాడే ఆర్హత రాష్ట్రంలో ఉన్న వైఎస్ఆర్ పార్టీ నాయకులకు లేదని అన్నారు

వైసిపి నాయకులు ఆగడాలు మానుకోవాలి

- అధికారం చేతుల ఉందని ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తే ప్రజలే గుణపాఠం చెప్తారు
- టిడిపి పూతలపట్టు ఇంచార్జి మురళి మోహన్

బంగారుపాలెం, జూలై 22, మనం న్యూస్ అధికారం చేతుల ఉందని ఇష్టం వచ్చినట్ల తెలుగుదేశం పార్టీ నాయకులపై దౌర్జన్యం చేయడం మానుకోవాలని తెలుగుదేశం పార్టీ పూతలపట్టు నియోజకవర్గం ఇన్చార్జి మురళీమోహన్ శనివారం బంగారుపాలి మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జిల్లాలో మండలాల్లో వైఎస్ఆర్ పార్టీ నాయకులు దౌర్జన్యాలు ఎక్కువైందని ఈ దౌర్జన్యాలు అరికట్టకపోతే త్వరలో రానున్న ఎన్నికల్లో వైసిపి కార్యకర్తలకు వైసీపీ నాయకులకు ప్రజలే బుద్ధి చెప్తారని విలేకరుల సమావేశంలో తెలియజేశారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా వైసిపి ప్రభుత్వం దౌర్జన్యాలు ఎక్కువైపోయిందని ప్రజలు దీన్ని గమనిస్తున్నారని తెలిపారు.ఒక ఎస్సీ కులానికి చెందిన ఎమ్మెల్యే ఎంఎస్ బాబు దళితులకు దళితులకు చిచ్చు పెట్టాడని మీడియా మిత్రులకు ఆరోపించారు. ఒక దళిత కులానికి చెందిన ఎమ్మెల్యే దళితులకు అండగా లేకపోగా ఇలాంటి చర్యలు చేయడం చేయమైన చెడ్డ అన్నారు. వైసిపి కార్యకర్తలను తెలుగుదేశం పార్టీ నాయకులు ఎదురుకోవాలని సూచించారు. వైయస్సార్ ప్రభుత్వం చేస్తున్న అరాచకులను ప్రజలు చూస్తున్నారని తెలిపారు. ఈ దాడులన్నీ ప్రభుత్వానికి తెలిసి జరుగుతున్నాయని అన్నారు. వైసీపీ ప్రభుత్వానికి పోలీసులు భయపడుతున్నారని మీడియా మిత్రులకు తెలియజేశారు. పోలీసులు వారి పని వారి చేయకుండా వైసిపి కార్యకర్తలకు చెప్పిన మాటలు విని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై దెబ్బలు తిన్న వారి పైనే కేసులు పెట్టడం ఎంతవరకు సమయుక్తమని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మండల టిడిపి ఉప అధ్యక్షులు జనార్దన్ గౌడ్. రాధాకృష్ణ. టిడిపి బీసీ సెల్ ఈదిగ సంఘం కార్పొరేషన్ నెంబర్ బుస నాగరాజా. మాజీ ఎంపీటీసీ గిరిబాబు. పూతలపట్టు తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు లగడపాటి కృష్ణకుమారి. దేవేని. జెసిపి శివ. రాజేంద్ర రైతు నాయకుడు. పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

జిల్లాలో రీ సర్వే ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

- జాయింట్ కలెక్టర్

తిరుపతిటౌన్, జూలై 22, మనం న్యూస్: జిల్లాలో రీ సర్వే ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేలా సంబంధిత అధికారులు దృష్టి పెట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డి.కె.బాలాజీ తెలిపారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కన్ఫెరెన్స్ హాల్ లో సర్వే డీటిలతో రీసర్వే, మ్యూటేషన్ తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మక చేపట్టిన రీసర్వే ప్రక్రియలో భాగంగా జిల్లాలో రోజు వారి ప్రణాళికతో సర్వేను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రీ సర్వేకు సంబంధించి భూముల హద్దులకు సంబంధించిన ప్రతి అప్పీల్‌కు స్పీకింగ్ ఆర్డర్ ను స్పష్టంగా రైతులకు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మ్యుటేషన్స్ కు బా సంబంధించిన దరఖాస్తులను బియాండ్ ఎస్ఎల్ఎ కు వెళ్లకుండా గడువులోపు పూర్తి చేయాలని తెలిపారు. రీ సర్వే పూర్తయిన గ్రామాలలో తప్పనిసరిగా గ్రామసభ ఏర్పాటు చేసేలా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.డి సర్వేయర్ జయరాజ్, సర్వే అధుకారులు తదితరులు పాల్గొన్నారు.

జూలై 24న అంగప్రదక్షిణ టికెట్ల కోటా విడుదల



తిరుమల, జూలై 22, మనం న్యూస్: తిరుమల శ్రీవారిఅంగప్రదక్షిణటికెట్లకు సంబంధించిన అక్టోబరు నెలకోటాను జూలై 24న ఉదయం 10 గంటలకు టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. శ్రీవాణి ట్రస్టు దాతల కోసం శ్రీవాణి ట్రస్టుదాతలకు దర్శనం, గదులకు సంబంధించి అక్టోబరుకోటాను జూలై 24న ఉదయం 11 గంటలకు టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.వృద్ధులు, దివ్యాంగుల దర్శనకోటా వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా అక్టోబరు నెల ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్లకోటాను జూలై 24న మధ్యాహ్నం 3 గంటలకు టిటిడి ఆన్లైన్లో విడుదల చేయనుంది.ప్రత్యేక ప్రవేశ దర్శనటికెట్లఅదనపు కోటావిడుదల ఆగస్టు, సెప్టెంబరు నెలలకు సంబంధించిన ప్రత్యేక ప్రవేశ దర్శనటికెట్ల అదనపుకోటాను జూలై 25న ఉదయం 10 గంటలకు టిటిడి ఆన్‌లైన్‌లో విడుదలచేయనుంది.ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లఅక్టోబరు కోటా విడుదల అక్టోబరు నెలకు సంబంధించిన ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను జూలై 25న ఉదయం 10 గంటలకు టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.గదులకోటా... తిరుమల, తిరుపతి, తలకోనలో అక్టోబరు నెల గదులకోటాను జూలై 26న ఉదయం 10 గంటలకు ఆన్లైన్లోవిడుదలచేస్తారు. భక్తులు ఈ విషయా లను గమనించి వెబ్ సైట్ లోసేవాటికెట్లను బుక్ చేసుకోవాలని కోరడమైనది

ఎన్నికల ఓటర్ల పై తహశీల్దారులతో సమీక్ష సమావేశం

బంగారుపాళ్యం, జూలై 22, మనం న్యూస్: చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజవర్గం, పూతలపట్టు తాసిల్దార్ కార్యాలయంలో ఎన్నికల ఓటర్ల పై తాసిల్దారులతో ఎన్నికల ఆఫీసర్ పర్వీన్ శనివారం సమావేశమయ్యారు. పూతలపట్టు నియోజకవర్గ పరిధిలో గల ఐదు మండలాలలో నాయకులతో కలుపుకుని బిఎల్‌వోలను, బిఎల్‌ఏలను కలుపుకొని ప్రతి గడపగడపకు వెళ్లి ఓటరు సర్వేలు నిర్వహిం చాలని ఆమె తెలియజేశారు.243 పోలింగ్ బూత్లకు, బిఎల్‌ఓ లను నియమించాలని, ఆమె తెలిపారు. ప్రతి బిఎల్‌ఓ రోజుకు 40 గృహాలు సర్వే చేయాలని ఆమె సూచించారు. ఓటరుకు సంబంధించి ప్రతి మంగళవారం మండల తాసిల్దార్ కార్యాలయంలో ఏవైనా ఫిర్యాదులు ఉంటే చేయవచ్చని ఆమె తెలిపారు. జూలై 21 నుండి ఆగస్టు 21 వరకు ఒక నెల రోజులలో ఈ కార్యక్రమం పూర్తి చేయాలని ఎన్నికల అధికారి పర్వీన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోమండల తాసిల్దార్లు బెన్ రాజ్, సుశీలమ్మ, చిట్టిబాబు హనుమంతు, విజయభాస్కర్ లు పాల్గొన్నారు. ఐరాల మండల కన్వీనర్ బుజ్జి రెడ్డి, చిత్తూరు జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి, టిడిపి బిజెపి సిపిఐ సిపిఎం పార్టీల నుండి నాయకులు పాల్గొన్నారు.

నలగంపల్లిలో దళితులు దళితులపై దాడి ఇరు వర్గాల కేసు నమోదు

బంగారుపాలెం, జూలై 22, మనం న్యూస్: బంగారుపాలెం మండలంలోని నలగాంపల్లి గ్రామంలో దళితులు దళితులపై ఘర్షణ కేసు లోశనివారం ఇరువర్గాల పై కేసు నమోదు చేసినట్లు సీఐ నాగరాజు రావు తెలిపారు. ఇరువర్గాల కేసుల్లో దినకర్. చిట్టిబాబు. అనిల్. నిఖిల్. వారిపై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలిస్తున్నట్లు సీఐ నాగరాజరావు తెలిపారు. వీరిని చిత్తూర్ రిమాండ్కు పంపినట్లు పోలీసులు తెలిపారు

జగనన్న సురక్ష కార్యక్రమం

కుప్పం, జూలై 22, మనం న్యూస్ : కుప్పం మున్సిపాలిటీ లోని 16,17 వార్డులకు సంబంధించిన సచివాలయం 2 లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని స్థానిక వార్డు కౌన్సిలర్లు డా. సుధీర్, రంగన్న ఆధ్వర్యంలో జరిగింది,ముఖ్య అతిధిగా విచ్చేసిన మున్సిపల్ చైర్మన్ డా. సుధీర్ ఈ సదా అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని కోరారు, అదేవిధంగా సచివాలయం రెండులో ఎక్కువగా సర్టిఫికెట్లు నమోదు చేసిన నలుగురు వాలంటీర్లకు తిరుమల దేవి, ప్రమీల, కాంచన, దివ్యభారతి వీరికి చైర్మన్ డా. సుదీర్ సుధీర్ తన వంతు నగదు బహుమతిని అందించారు, ఈ కార్యక్రమం గురించి మాట్లాడుతూ డా. సుధీర్ మాట్లాడుతూ చేతకాని తెలుగుదేశం ప్రభుత్వం గురించి ఆలోచించడం కన్నా సంక్షేమ అభివృద్ధి దిశగా ముందుకెళుతున్న మన జగనన్నను అందరూ ఆశీర్వదించాలని తెలిపారు,రంగన్న మాట్లాడుతూ వాలంటీర్లు అందరూ వారి కేటాయించిన 50 ఇంట్లో ప్రతి ఒక్కరికి కావలసినటువంటి సర్టిఫికెట్లు క్యాస్ట్, ఇన్కమ్, నేటివిటీ, బర్త్ మరియు డెత్ సర్టిఫికెట్లు రెవిన్యూకి సంబందించినటువంటి ముటేషన్, వన్ బి, అడంగల్ ఇటువం టి సుమారు 11 సర్టిఫికెట్లు వారికి ఫ్రీగా డబ్బులు తీసుకోకుండా సచివాలయంలో అందిస్తున్నాము మీరు ప్రతి ఒక్కరు మీకు మంచి చేసే మన అందరి ముఖ్యమంత్రిని మళ్లీ గెలిపించాలని కోరారు,ఈ కార్యక్రమంలో ఆంజనేయస్వామి గుడి చైర్మన్ కుమరేష్ మున్సిపాలిటీ అధికార ప్రతినిధి ఇంతియాజ్ , మున్సిపాలిటీ కో. కన్వీనర్ జయశంకర్ మరియు మున్సిపాలిటీ సిబ్బంది, ఆశ వర్కర్లు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, లబ్ధిదారులు, ప్రజలు అందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

ఏరియా ఆసుపత్రిలో డిప్యూటీ డిఎంహెచ్ఓ తనిఖీలు

శ్రీకాళహస్తి, జూలై 22, మనం న్యూస్: తిరుపతి డివిజన్ డిప్యూటీ డిఎమ్ అండ్ హెచ్వో డాక్టర్ సుధారాణి శనివారం శ్రీకాళహస్తి ఎరియా ఆసుపత్రి ని తనిఖీ చేశారు. జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా క్షేత్ర స్థాయిలో జరుగుతున్న ప్రజారోగ్యశీ,వైద్య సేవల కార్యక్రమాలను అంచనా వేయడానికి కేరళలోని జనాభా పరిశోధన కేంద్రం వారు వస్తున్న సందర్భంగా ఆమె ఈ పరిశీలనలు చేశారు.ఆసుపత్రిలో రోగులకు అందుతున్న ఔట్ పేషెంట్ వైద్య సేవలు, రోగనిర్ధారణ పరీక్షలు, మందుల వితరణ,జననీ సురక్ష,ప్రధాన మంత్రి మాతృత్వ వందన యోజన వంటి ఆర్థిక వెసులుబాట్లు, ప్రసూతి సేవలు,కుటుంబ నియంత్రణ సేవలు, శస్త్ర చికిత్సలు, యన్సీడీసీడి ,హెల్త్ ఐడీలు,అభా కార్డులు, హైరిస్క్ ప్రెగ్నెన్సీ గలవారికి అందిస్తున్న సేవలు,ఆసుపత్రి పరిశుభ్రత, పారిశుద్ధ్యం అనేక ఇతర అంశాలపై ఆమె ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ ప్రవీణ్ లతో చర్చించారు.పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు మాధవ్, బాలు సాయి, జావేద్ లను ఎన్ సీడీసీడి, హెల్త్ ఐడీ

శ్రీసిటీని సందర్శించిన ఏపీ చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ

శ్రీసిటీ, జూలై 22, మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కె.సునీత ఐఏఎస్ శుక్రవారం సాయంత్రం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఆమెకు సాదర స్వాగతం పలికి, పారిశ్రామిక నగరం ప్రగతి, తాజా పరిణామాలను వివరించారు. ఆమె ఎంతో ఆసక్తితో శ్రీసిటీలోని వివిధ అంశాలపై ఆరా తీశారు.పర్యటనలో భాగంగా ఆమె టోరే ఇండస్ట్రీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమను సందర్శించారు. ఈ పరిశ్రమ సాంకేతిక వస్త్ర సామగ్రిని ఉత్పత్తి చేసి దేశ విదేశీ మార్కెట్లకు సరఫరా చేస్తుంది. టోరే మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ మసాహిరో నిషిజావా ఆమెను పరిశ్రమ లోపలకు తీసుకువెళ్లి తయారీ విధానాన్ని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ సహాయం, సహకారం పట్ల సంతృప్తి చెందుతున్నారా అంటూ ఈ సందర్భంగా ఆమె వారిని ఆరా తీయగా, పరిశ్రమ ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. అనంతరం ఆమె శ్రీసిటీలోని పలు పరిశ్రమల సీఈఓ లతో సమావేశమై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలను వివరించి, రాష్ట్రంలో సులభతర వ్యాపారం పట్ల వారి అభిప్రాయాలను కోరారు. శ్రీసిటీ మేనేజ్‌మెంట్ ద్వారా వారి అభిప్రాయాలు, సూచనలను క్రోడీకరించి అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.శ్రీసిటీని సందర్శించినందుకు ప్రిన్సిపల్ సెక్రటరీకి డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఆమె పర్యటన చాలా ముఖ్యమైనదని, ఆమె పరిశీలనలు సూచనలు చాలా ప్రయోజనకరంగా ఉంటాయని అన్నారు.

విద్యార్థులకు రెండవ సెమిస్టర్ పాఠ్య పుస్తకాలు పంపిణీ

● జడ్పిటిసి చిల్లకూరు యుగంధర్ రెడ్డి

చంద్రగిరి, జూలై 22, మనం న్యూస్ : చంద్రగిరి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 6,7,8,9వ తరగతి విద్యార్థులకు రెండవ సెమిస్టర్ పాఠ్యాపుస్తకాలు జడ్పిటిసి చిల్లకూరు యుగంధర్ రెడ్డి శనివారం పంపిణీ చేశారు. ఎంఈఓ శ్రీ వరం లలిత కుమారి ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ముద్దికుప్పం రూప రామ్మూర్తి పాల్గొన్నారు. జడ్పిటిసి యుగంధర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఉచితంగా జగనన్న విద్యా కానుక అందించారని, మీరు మంచి క్రమశిక్షణతో బాగా చదువుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అవరోధించాలని అన్నారు. ఈ క్రమంలోని సర్పంచ్ రూప రామమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదివి, మంచి మార్కులు సాధించి పాఠశాలకు మంచి పేరు తేవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట రమణారెడ్డి, విద్య కమిటీ చైర్మన్ రుక్మిణి, వార్డ్ మెంబర్ జ్యోతి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

కుప్పం అందుబాటులో జియో నెట్ వర్క్

కుప్పం, జూలై 22, మనం న్యూస్ : కుప్పం మున్సిపాలిటీ పరిధిలో మంజునాథ్ కేబుల్ నెట్వర్క్ ఆధ్వర్యంలో జియో ఫైబర్ సేవలు త్వరలో ప్రారంభం కానున్నది, దీనికి సంబంధించిన పనులు శనివారంకుప్పం మునిసిపల్ ఆఫీస్‌లోగల జియో టవర్ నుండి ప్రారంభం చేసారు. త్వరలో కుప్పం నగరంలో జియో ఫైబర్ సేవలు ప్రారంభం నేపథ్యంలో కుప్పం ప్రజలు ఈసేవలను ఉపయోగించుకోవాలని మంజునాథ్ కేబుల్ నెట్ వర్క్ చైర్మన్ నంద కుమార్, ఎండి అవినాష్ రాయల్ తెలిపారు మరిన్ని వివరాలు త్వరలో తెలుపుతామని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో మంజు నాథ్ కేబుల్ నెట్వర్క్ చైర్మన్ నంద కుమార్, ఎండిఅవినాష్ రాయల్, వైస్ చైర్మన్ విజయ్, శీను, సూర్య, రమేష్ , ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

పేదలకోసమే జగనన్న సురక్ష కార్యక్రమం

● బాబురెడ్డి

రామకుప్పం, జూలై 22, మనం న్యూస్ : రామకుప్పం మండలంలోని విజలాపురం గ్రామ సచివాలయంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో 11 రకాల సేవలకు సంబందించి ఉచితంగా ధ్రువపత్రాలు అందించడం జరిగినది ఈ కార్యక్రమంలో కుల ధృవీకరణ పత్రాలు, ఆదాయధ్రువీకరణ పత్రాలు కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రాలు, బియ్యం కార్డులు మరియు ఆధార్ మొబైల్ నెంబర్ లింక్ రీ ఇష్యూ సర్టిఫికెట్ మొదలైన సేవల ధృవపత్రాలు మొత్తంగా అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో నియోజక వర్గ స్థాయి ప్రత్యేక అధికారి శ్రీ చిన్నారెడ్డి, మండల స్థాయి ప్రత్యేక అధికారి పురుషోత్తం మండల ఎంపీపీ సుబ్రమణ్యం స్థానిక ఎం. పి.టి.సి వెంకట్రామే గౌడు, మండల కన్వీనర్ బాబు రెడ్డి మండలకో కన్వీనర్ చంద్రారెడ్డి మాజీ సర్పంచ్ మురళీకృష్ణారెడ్డి బోరు చంగారెడ్డి మంజునాథ్ రెడ్డి,ఎంపిడిఓ రాధాకృష్ణ, పంచాయితీ కార్యదర్శి బాబు సచివాలయం సిబ్బంది వార్డు సభ్యులు మరియు ఇతర నాయకులు, ప్రజలుపాల్గొన్నారు.

శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

కాణిపాకం, జూలై 22, మనం న్యూస్: శ్రీ స్వామివారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్యామ్ సుందర్, కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసిన దేవస్థానం ఈ.వో వెంకటేశు, ఈ కార్యక్రమంలో చిత్తూరు ఆర్డీవో రేణుక, ఆలయ ఏఈఓ కృష్ణారెడ్డి, సూపర్డెంట్ రంగ స్వామి, ఐరాల ఎమ్మార్వో, కాణిపాకం ఎస్ఐ, టెంపుల్ ఇన్స్పెక్టర్ సురేష్, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మాదిగల విశ్వరూప మహాసభ విజయవంతం చేద్దాం

● ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి నియోజకవర్గ సమీక్ష సమావేశం

రామసముద్రం, జూలై 22, మనం న్యూస్: ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరాజు. మహాజన నేత, ఎమ్మార్పీఎస్ మరియు ఎమ్మెస్పి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం, ఎస్సీ వర్గీకరణ సాధనకై ఆగస్టు 2వ వారం హైదరాబాదులో జరగనున్న మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయుటకై మదనపల్లిలోని గొల్లపల్లి సమీపంలోగల అక్షయ ఫంక్షన్ హాల్‌లో జరిగినటువంటి ఎమ్మార్పీఎస్ మరియు ఎంఎస్పి నియోజకవర్గ సమీక్ష సమావేశమునకు, రామసముద్రం నుండి అధిక సంఖ్యలో ఎమ్మార్పీఎస్ మరియు ఎంఎస్పి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనడంజరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరాజు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టులో రెండవ వారంలో హైదరాబాద్లో జరగనున్న మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయుటలో భాగంగా నియోజకవర్గ నాయకులకు మరియు కార్యకర్తలకు ఎమ్మార్పీఎస్ మరియు ఎంఎస్పి గురించి అనేక విషయాలను తెలియజేశారు. మరియు మాదిగల చిరకాల వాంఛ అయినటువంటి ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ కోసం ప్రతి గ్రామంలో ప్రతి ఇంటి నుంచి అనేకమంది ఈ విశ్వరూప మహాసభకు తరలివచ్చి చివరి దశలో ఉన్నటువంటి ఈ ఎస్సీ వర్గీకరణకు సహకరించి మాదిగ జాతి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా కన్వీనర్ బండ కింద మనోహర్ మాదిగ, అన్నమయ్య జిల్లా ఇన్చార్జి

కేఎన్ రాజు మాదిగ, ఉమ్మడి చిత్తూరు జిల్లా కన్వీనర్ దుడ్డు రామకృష్ణ, ఎమ్మార్పీఎస్ చిత్తూరు జిల్లా ఇన్చార్జ్ దేవరాజు మాదిగ, అన్నమయ్య జిల్లా ఎంఈఎఫ్ కన్వీనర్ హరి, ఎంఎస్పి నియోజకవర్గ ఇన్చార్జ్ ఆరేటు వాసు, ఎమ్మెస్పీ టౌన్ అధ్యక్షులు రాజా, ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు వై రవీంద్ర, గొల్లపల్లి వార్డు కౌన్సిలర్ ప్రసాద్ బాబు, నియోజకవర్గం మీడియా ఇంచార్జ్ రెడ్డి శేఖర్,గొల్లపల్లి వేణుగోపాల్, రామసముద్రంఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రాజేష్, ఉపాధ్యక్షులు గంగాధర్, ఎం ఎస్ పి మండల ఇంచార్జ్ ఉపాధ్యాయులు కొండప్ప, ప్రధాన కార్యదర్శి సుధాకర్, ప్రచార కార్యదర్శి వాసు, నడింపల్లి హరి,వీహెచ్పీఎస్ మండల అధ్యక్షుడు విశ్వనాథ్, ఎమ్మార్పీఎస్ మండల కో ఇన్చార్జ్ రాజేష్, ఎమ్మార్పీఎస్ కార్యకర్త సికే రవి,ఎమ్మెస్ ఎఫ్ మండల ఉపాధ్యక్షుడు భాస్కర్, ఎలకపల్లి మమ్మీ, గంగాధర్, నారాయణ, నరసింహులు, శంకర, పాతూరు నరసింహులు, రామచంద్ర, హరిజనవాడ నరసింహులు, లక్ష్మీపతి, వాటర్ మాన్ మంజు, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

అన్నమయ్య గొప్ప సామాజిక సంస్కర్త

● శ్రీసిటీ సాహిత్య సదస్సులో భూమన్ వ్యాఖ్య

శ్రీసిటీ, జూలై 22, మనం న్యూస్: ప్రముఖ కవి, తెలుగు పదకవితా పితామహుడు శ్రీ తాళ్లపాక అన్నమాచార్యులు 15వ శతాబ్దంలోని ఓ గొప్ప సామాజిక సంస్కర్త అంటూ శ్వేతా మాజీ డైరెక్టర్ భూమన్ (సుబ్రహ్మణ్యం రెడ్డి) అన్నారు. శ్రీసిటీ ఆధ్యాత్మిక సాహిత్య వేదిక శ్రీవాణి ఆధ్వర్యంలో శనివారం ఉదయం శ్రీసిటీలో అన్నమయ్య – సామాజికత' అనే అంశంపై భూమన్ ప్రసంగం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భూమన్ ప్రసంగిస్తూ అన్నమయ్య సామాజిక దృక్పథం గురించి, ఆయన సంకీర్తనల ద్వారా సమాజంలోని ప్రజలందరి సమానత్వం కొరకు ఎలా ప్రచారం చేశాడో వివరించారు. సంగీత సాహిత్యాలను మేళవించి సూక్తిరత్నాలను అందించిన వాగ్గేయకారులలో అన్నమయ్య అగ్రగణ్యులని భూమన్ వ్యాఖ్యానించారు. ఆయన కేవలం భక్తి కవి కాదు. భక్తి ద్వారా సంఘ సంస్కరణకు, సామాజిక చైతన్యానికి పాటుపడిన ప్రజాకవి అని చెప్పారు. జనులలో భక్తిభావాన్ని పెంపు చేస్తూనే సామాజిక చైతన్యం తీసుకురావాలని ఆరాడ పడ్డారని తెలిపారు. శిష్టజానపద సంస్కృతిని కాపాడుతూనే జనజీవననానికి సంబంధించి ఎన్నో సంకీర్తనలు రాశారని, సుమారు 32 వేల పద కవితలు రాసి, ఆలపించి పదకవితా పితామహుడి'గా వినుతికెక్కారన్నారు. తన సంకీర్తనలలో స్వామి ఘనతను, ఆయన ఉత్సవాది విశేషాలను పేర్కొంటూనే సామాజికా అంశాలను సందర్భానుగుణంగా ప్రస్తావించినట్లు వివరించారు. ఇలాంటి కీర్తనలు కచేరీలలో పాడడం మనకు కనిపించక పోవడం ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు. శ్రీవాణి వేదిక అన్నమయ్య సామాజిక కీర్తనలకు ప్రాధాన్యత ఇస్తూ వినూత్న కార్యక్రమం చేపట్టడాన్ని అభినందించారు. అన్నమాచార్య సామాజిక దృక్కోణానికి అనుగుణంగా భూమన్ ఎంపిక చేసిన కొన్ని కీర్తనలను టిటిడి అన్నమాచార్య ప్రాజెక్టికి చెందిన గాయకులు సరస్వతీ ప్రసాద్ వీనుల విందుగా ఆలపించగా, వాయిద్య కళాకారులు పి.పాండురంగారావు (తబలా), శంకర్ (వయోలిన్), సురేష్ (శృతి) సహకారం అందిం చారు. వారు ఆలపించిన 'తందనాన బ్రహ్మమొక్కటే', 'ఏ కులజుడైన నేమి'తో పాటు మరికొన్ని కీర్తనలు శ్రోతలను విశేషంగా అలరించాయి. భూమన్తో పాటు టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టుకు చెందిన విశిష్ట కళాకారులకు శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి సాదర స్వాగతం పలికి సత్కరించారు. శ్రీసిటీలో స్థానిక కళాకారులను ప్రోత్సహిస్తూ సాహిత్య, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించడం యొక్క ఉద్దేశ్యాన్ని ఆయన క్లుప్తంగా వివరించారు. కార్యక్రమానికి పీఆర్వో పల్లేటి బాలాజీ నేతృత్వం వహించారు.

కాణిపాక చైర్మన్ దక్కేది ఎవరికి?

● స్వయంభు వినాయకుడు ఆశీస్సులు ఎవరికి...??

చిత్తూరు జిల్లా ప్రతినిధి, జూలై 22, మనం న్యూస్: శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి దేవాలయ చైర్మన్ పదవి కాలం ముగుస్తున్న తరుణంలో రసవత్తరంగా మారుతున్న సమీకరణాలు. ఉత్కంఠగా మారుతున్న చైర్మన్ పీఠం. శ్రీ కాణిపాక శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం చైర్మన్ పదవి కాలం ముగుస్తున్న సమయంలో ఆశావాహులు తెరపైకి అరంగేట్రం చేస్తున్నారు. ఎవరెవరి పాచికలు వారు వారు చేస్తున్నారు. ఆశావాహుల్లో ఉత్సాహం మొదలైనది.మొదటి నుండి కాణిపాక చైర్మన్ పదవి రేసులో మొదటి స్థానంలో అగరంపల్లికి చెందిన చరణ్ రెడ్డి రేసులో ఉన్నప్పటికీ కూడా ఆయనను వరించలేదు. ఎమ్మెల్యే గారు కూడా తనకే ఇస్తాను అని హామీ ఇచ్చారు అని, లోకల్ బాడీ ఎలక్షన్స్ లో సర్పంచ్ గా విత్ డ్రా చేసుకోవాలని చరణ్ రెడ్డికి కాణిపాకం చైర్మన్ పదవికి కూడా సపోర్ట్ చేస్తామని ఉభయదారుల నాయకులు కూడా హామీ ఇచ్చారు. పార్టీకి నిజమైన కార్యకర్తగా, ఒక నాయకుడిగా మొదటి నుంచి కూడా చాలా ఖర్చు పెట్టుకున్నారు. అలాగే కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో కూడా ఆయన పాత్ర కీలకంగానే ఉంది. అలాగే పార్టీ పెద్దల దీవెనలు కూడా ఇతనికి ఉన్నాయి అయినప్పటికీ కూడా ఈసారైనా చైర్మన్ పదవి వరిస్తుందా కల కలగానే మిగులుతుందా..?తెరపైకి ఇంకొక నాయకుడు మొదటినుంచి పార్టీ కోసం ఒక కార్యకర్తగా పనిచేస్తూ మరియు కాణిపాకం గుడి అభివృద్ధి లో చినకాంపల్లి చిన్నారెడ్డి భాగస్వామ్యం అవుతూనే ఉన్నారు. ఇతను కూడా చైర్మన్ పదవిని ఆశిస్తున్నారు కాకపోతే చిన్నారెడ్డికి ఉభయ దారుల్లో వ్యతిరేకత ఉంది. మరి చైర్మన్ పదవి దక్కుతుందో లేదో వేచి చూడాలి.ఇక ఇప్పుడు చైర్మన్ హోదాలో ఉన్న మోహన్ రెడ్డి మళ్ళీ తనకే కావాలని తను అభివృద్ధి చేస్తున్నాననే నానుడిని తెరపైకి తీసుకొస్తున్నారు. ఎమ్మెల్యే ఆశీస్సులు ఇతనికి మెండుగా ఉన్నాయి. అయినప్పటికీ ఉభయదారుల వ్యతిరేకత వల్ల ఇతనికి మరొకసారి ఈ పీఠం దక్కుతుందా లేదో..వేచి చూడాల్సిందే...!!??ఇంకా కొంతమంది ఆశావాహులు ఉన్నప్పటికీ కూడా అంత బలమైన వారు కాకపోవడంతో చల్లబడి ఉన్నారు.మరి ఈ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థాన చైర్మన్ పీఠం ఎవరికి దక్కుతుందో ఆ వినాయక స్వామి ఆశీస్సులు ఎవరికి లభిస్తాయో మరికొంత కాలం వేచి చూడాల్సిందే.

ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన వాహనాలు బహిరంగ వేలం

● ఎస్ఐ చంద్రశేఖర్

రామసముద్రం, జూలై 22, మనం న్యూస్: ఎక్సైజ్ కేసుల్లో పట్టుబ డిన వాహనాలను బహిరంగ వేలం వేస్తున్నట్లు రామసముద్రం ఎస్ఐ చం ద్రశేఖర్ అన్నారు.ఆయన మాట్లాడుతూ ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన 12 ద్విచక్రవాహనలు ఈ నెల 25 న ఉదయం 10 గంటలకు రామసముద్రం పోలీసువారి ఆధ్వర్యంలో పోలీసు స్టేషన్ ఆవరణంలో వేలం వేస్తున్నామ ని, ఆసక్తి కలవారు వాహనం విలువలో సగం చెల్లించి వేలంపాటలో పాల్గొనవలసిందిగా తెలియ చేశారు. అలాగే వాహనాన్ని వేలంలో పొందిన వెక్తి మిగిలిన పైకంచెల్లించి వాహనాన్ని పొందవచ్చునని అన్నారు. అలాగే వాహనం విలువ జి ఎస్ టితో కలిపి చెల్లించవలసిందిగా ఎస్సై తెలియచేసారు.

కళ్యాణ్ ఫౌండేషన్ తరపున ప్రతిభా పరీక్ష కార్యక్రమం

కుప్పం, జూలై 22, మనం న్యూస్: కుప్పం మండలంలోని పరమసముద్రం వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకులం(బాలికలు) లో కళ్యాణ్ ఫౌండేషన్ తరపున ప్రతిభా పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంస్థ అధ్యక్షుడు డా.ఎం.పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ పరీక్షను 8,9,10 మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులకు నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రతతో చదివి మంచి స్థానానికి చేరుకోవాలి అని అన్నారు.అదేవిధంగా విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలి అన్నారు.ఈ సందర్భంగా పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 30 మంది విద్యార్థులకు మెడల్స్,అట్టలు, నోట్ బుక్స్ మరియు పెన్నులను డా.ఎం.పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, ప్రిన్సిపాల్ మల్లీశ్వరి,సూపరిడెంట్ రంగడు ఉపాధ్యాయులు, సభ్యుడు అశోక్ కుమార్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

భూ ఆక్రమ దారుల నుంచి రక్షించండి

● దళిత మహిళ వేడుకోలు

శ్రీకాళహస్తి రూరల్, జూలై 22, మనం న్యూస్ : భూఆక్రమణలంతా దళితులు, బీసీలకు చెందిన అదికూడా చిన్న సన్నకారు రైతులకు చెందినవిగా ఉంటున్నాయి. అధికారులు నేతలు కూడా పేదల పట్ల సరైన నిర్ణయాత్మకమైన చర్యలు చేపట్టక పోవడం విచారకరం. ఓదళిత మహిళతన భూమిని అదికూడా భూపంపిణీలో మంజూరు చేసిన భూమిని ఆక్రమిస్తున్నారని అధికారులు, నేతల వద్దకుకు కాకుండా మీడియాను న్యాయం చేయమని వేడుకోవడం వెనుక ఆమె ఆవే దననుఅర్థం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనావుంది. శ్రీకాళహస్తి మండలం టిపీంవి కండ్రిగ గ్రామ గిరిజన కాలనీలో నివసిస్తున్న పర మేశ్వరి ఇచ్చిన వివరాలు ఇలా ఉన్నాయి, తాను ఎస్సి కులమునకు చెందినదని ఆచారి కులమనుకు చెందిన ఒకరిని వివాహం చేసుకుంది. 2007వ సంవత్సరంలో భూపంపిణీ సమయంలో ఆమెకు గుంటకింద పల్లి గ్రామ లేఖల దాఖల్లో 8/1 -2.98 సెంట్లు మంజూరు కాగా 8/3 – 2.95 సెంట్లు భూమిని గురువా రెడ్డి వద్ద తీసుకుంది. ఇప్పుడు కొంతమంది వ్యక్తులు తనకు ఎటువంటి బంధువర్గం లేదని, ఒంటరి వాళ్ళని తెలుసుకొని పొలం దగ్గరకు వచ్చి దౌర్జన్యం చేస్తున్నారని తెలి పింది.పొలంకు సంబంధించి ఎలాంటి పత్రాలు లేవు అని ఆక్రమించు కున్నామని అసత్య ఆరోపణలు చేసారని తెలిపింది. కొందరు పొలం దగ్గర గొడవ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. తమకు సంబం ధించిన సంబంధించిన పత్రాలు తమ వద్ద ఉన్నట్లు వివరించింది. మీడియా వారు తనకు న్యాయపరమైన సహాయం చేయవలసిందిగా కొరింది.

పార్టీని బలోపేతం చేసే దిశగా రెండు విభాగాలుగా ఏర్పాటు

కుప్పం, జూలై 22, మనం న్యూస్ : కుప్పం నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసేదిశగా పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీనారా చంద్రబాబు నాయుడు ఆదే శాల మేరకు విభాగాలను నియమిం చడంజరిగింది. నియోజకవర్గ స్థాయిలో కొత్తగా రెండు విభాగాలను ఏర్పాటు చేయడం జరిగింది పార్టీ విస్తరణ విభాగం కార్యకర్తల సంక్షేమ విభాగం డా.బి. ఆర్ సురేష్ బాబుకి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పదవితో పాటు కుప్పం నియోజకవర్గ పార్టీ విస్తరణ విభాగం కన్వీనర్‌గా నియ మించడం జరిగింది. డి.ఎస్ త్రిలోక్ కుప్పం నియోజకవర్గ కార్యకర్తల సంక్షేమ విభాగం కన్వీనర్ గానియమించడం జరిగింది. కుప్పం మం డలానికి చెందిన మణి రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమిం చడంజరిగింది. రామకుప్పం మండలానికి చెందిన డా.గిరిబాబు నాయక్ ఐటీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించడం జరిగింది. పార్టీ విస్తరణ విభాగంలో విజిప్రతాప్, కన్నన్, వెంకటరమణ(బాబు) మంజునాథ్(పూలమంజు) భాస్కర్. రాజారాం,బాబు, చిన్న తంబి, రామచంద్ర సభ్యులుగా నియమించడం జరిగింది. కార్య కర్తల సంక్షే మ విభాగంలో వెంకటరమణ (నాను) సింగరి శ్రీనివాస్, శకుం తల, డికె చంద్రశేఖర్, శ్రీనివాసులు, రామన్న, త్యాగరాజు, గని, ఉయ్యాల జయరామిరెడ్డి సభ్యులుగా నియమించడం జరిగింది.

ప్రతి విద్యార్థి చదువు పట్ల శ్రద్ధ వహించాలి

బుచ్చినాయుడు కండ్రిగ, జూలై 22, మనం న్యూస్: ప్రభుత్వ పాఠశా లలో రాబోవు పదో తరగతి పరీక్షల లో ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించాలని దృఢమైన సంకల్పంతో అడుగు ముందుకు వేయాలని, గమ్యం చేరుకునే అంతవరకు వేగము ఆగకూడదని, ఉత్తమ ఫలితాలు లక్ష్యంగా అడుగు ముందుకు వేయాల ని పాఠశాల ప్రధా నోపాధ్యాయుడు రమణయ్య తెలిపారు. ఈ సంద ర్భంగా ఆరో తరగతి నుండి తొమ్మిదో తరగతి విద్యార్థులు కూడా ఉద యం ఎనిమిది గంటల 15 నిమిషాల నుండి 8.50 వరకు, సాయం త్రం సమయంలో కూడా స్టడీ అవర్ ను ఉపాధ్యాయుల పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తెలుగు పండితులు శ్రీనివాసులు, పిడి కిషోర్, మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.

జగన్ రావాలి జగన్ కావాలి కార్యక్రమానికి అపూర్వస్పందన

హిందూపురం, జూలై 22, మనం న్యూస్ : హిందూపురం శ్రీనివాస చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, వైయస్సార్ సిపి నాయకుడు వాల్మీకి నరేష్ ఆధ్వర్యంలో జగన్ రావాలి జగన్ కావాలి నినాదాలతో రాబోవు24 లో జరుగు ఎన్నికల్లో హిందూపూర్ అసెంబ్లీ నుండి సీఎం జగన్మోహన్ రెడ్డి పోటీ చేయాలని కోరుతూ నిర్వహిస్తున్న పోస్ట్ కార్డుల ఉద్యమానికి అపూర్వ స్పందన లభిస్తుంది, ఈ సందర్భంగా వైయస్సార్సీపి నాయకుడు వాల్మీకి నరేష్ ఆధ్వర్యంలో శనివారం హిందూపురం పట్టణ పరిధిలోని రహమత్ పూర్, సిపిఐ కాలనీ(ఎర్ర కొట్టాలు)లో జగన్ కావాలి జగన్ రావాలి అనే నినాదాలు చేస్తూ హిందూపురం నుండి జగన్మోహన్ రెడ్డి పోటీచేయాలని కోరుతూ పోస్ట్ కార్డ్ ద్వారా తమ అభిప్రాయాలను తెలియజేస్తూ బాక్సుల్లోకి కార్డు వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు, సీఎం జగన్ మోహన్ రెడ్డి పరిపాలన అన్ని వర్గాల వారికి చేదోడు వాదోడుగా ఉందని అలాంటి వ్యక్తి హిందూపురం నుండి అసెంబ్లీకి పోటీ చేస్తే అత్యధిక మెజార్టీ సాధించి సీఎం అవుతారని మహిళలు పేర్కొన్నారు, హిందూపురం అసెంబ్లీ నుండి గెలుపొందితే ఈ ప్రాంతం మరింత అభివద్ధి అవుతుందన్న ఆశతో ఉన్నామని తెలిపారు, వైసిపి నాయకుడు వాల్మీకి నరేష్ మాట్లాడుతూ కుల మత పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు ఓ ప్రక్క ప్రజా సంక్షేమం మరో ప్రక్క ప్రజాభివద్ధికి కషి చేస్తున్న సీఎం జగన్ హిందూపురం నుండి పోటీ చేయాలని ప్రజల అభిప్రాయపడుతున్నారన్నారు జగన్మోహన్ రెడిపై ఉన్న అభిమానముతో హిందూపురం ప్రాంత ప్రజలు పోస్ట్ కార్డు ద్వారా తమ అభిప్రాయాలను తెలియజేస్తున్నారని ప్రజల ద్వారా వచ్చిన పోస్ట్ కార్డులు అన్నియు పార్టీ ప్రధాన కార్యాలయానికి సీఎం క్యాంప్ కార్యాలయానికి పంపడం జరుగుతుందన్నారు, ఇప్పటికే దాదాపు 8వేల పోస్ట్ కార్డులు

పంపడం జరిగిందన్నారు ఇంకా 25రోజులుపాటు పోస్ట్ కార్డు ఉద్యమం యధావిధిగా నిర్వహిస్తున్నామన్నారు.

విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యం

హిందూపురం టౌన్, జూలై 22, మనం న్యూస్ : విద్యార్థులు చక్కగా విద్యాభ్యాసం చేసి ఉన్నత స్థాయికి చేరుకోవడం వల్ల సమాజాభివద్ధి సాధ్యమవుతుందని న్యాయవాదులు పేర్కొన్నారు.శనివారం స్థానిక సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గహంలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో న్యాయవాదులు మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్ ఈవ్ టీజింగ్ వంటి బారినపడి తమ బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని సూచించారు. ఎవరైనా విద్యార్థులు పోలీసు కేసుల్లో చిక్కుకుంటే వారు ప్రభుత్వ ఉద్యోగాలకు అనర్హులవుతారని తెలిపారు తల్లిదండ్రులు ఎంతో కష్టపడి విద్యాభ్యాసం చేస్తుంటారని దీని దష్టిలో ఉంచుకొని వారి ఆశయాలకు అనుగుణంగా ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. అలాగే బాల్య వివాహాలు తదితర సాంఘిక దురాచారాలపై గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యసాధన కోసం అంకితభావంతో పట్టుదలతో కషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ వన్నెరప్ప, న్యాయవాదులు కళావతి, సంతోష్, కుమారి,నవేరా లైజనింగ్ ఆఫీసర్ శ్రీనివాసులు, లోక్ అదాలత్ హేమావతి, వార్డెన్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

కస్తూరిబా గాంధీ పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

గోరంట్ల, జూలై 22, మనం న్యూస్ : మండల పరిధిలోని మందలపల్లి కస్తూరిబా గాంధీ పాఠశాలను శనివారం జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను పరిశీలించారు. పాఠశాలలోని రికార్డులను విద్యార్థుల హాజర పట్టికను తనిఖీ చేశారు. తదనంతరం భోజనం మెనూ ప్రకారంపెడుతున్నారా! లేదా? అన్న వివరాలను విద్యార్థులతోఅడిగి తెలుసుకున్నారు. తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో స్వయంగా ఆయనే పాఠ్యపుస్తకాల్లోని కొన్ని ప్రశ్నలు అడిగి విద్యార్థుల నుండి సమాధానాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతోజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలుగు భాషా పట్టుతోపాటు ఇంగ్లీష్ పై కూడా శ్రద్ధ వహించాలని,ఇప్పటినుండి కష్టపడి చదివితే మంచి విజయాలు సాధించవచ్చని విద్యార్థులకు తెలిపారు. మెనూ ప్రకారం మీకు భోజనం అందిస్తున్నారా? అని అడిగి తెలుసుకున్నారు. స్టాక్ రూములో నిలువ ఉంచిన సరుకులను, కూరగాయలు, పరిశీలించారు. కోడిగుడ్లు అరటి పళ్లను ఎప్పటికప్పుడు తాజాగా ఉన్న వాటిని అందించాలని భోజనం ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. తాజాగా ఉన్న కూరగాయలు మాత్రమే వాడాలని ఆయన సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట తాసిల్దార్ రంగనాయకులు, కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపల్ శిరీష, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

లోక్ ఆదాలాత్‌లో మృతుడి కుటుంబానికి రూ. 84.50 లక్షల పరిహారం

శ్రీకాళహస్తి, జూలై 22, మనం న్యూస్ : ఓ రోడ్డు ప్రమాదంలో పరిహారానికి సంబంధించిన కేసు శ్రీకాళహస్తి 12వ అదనపు జిల్లా జడ్జి కోర్టులో శనివారం జరిగిన ప్రత్యేక లోక్ అదాలత్ లో పరిష్కారమైంది. ఈ మేరకు క్షక్షిదారులకు ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ ద్వారా 84.50 లక్షల రూపాయల పరిహారాన్ని చెల్లించే విధంగా శ్రీకాళహస్తి 12 వ అదనపు జిల్లా జడ్జి అన్వర్ భాషా పరిష్కరించారు. శ్రీ కాళహస్తికి చెందిన కేవీ శివ 2021 జూన్‌న గుజరాత్ రాష్ట్రం, మహీపాల్ జిల్లా, గోదార్ వద్ద కారులో ప్రయాణిస్తుండగా రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో కేవీ శివ మృతి చెందారు. దీంతో పరిహారం కోరుతూ ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్‌కి వ్యతిరేకంగా కేవీ శివ కుటుంబ సభ్యులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. క్షక్షిదారుల తరపున న్యాయవాది ఎన్ శారద, ప్రతివాదిగా ఎస్ బీఐ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున న్యాయవాది చెవిరెడ్డి శ్రీదేవి వ్యవహరించారు. కేసు పరిష్కారమైన సందర్భంగా క్షక్షి దారులకు ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ మేనేజర్ ఆర్ బాలాజీ, అసిస్టెంట్ మేనేజర్ వీ జ్యోతిలక్ష్మి ద్వారా శ్రీకాళహస్తి 12 అదనపు జిల్లా జడ్జి అన్వర్ భాషా శనివారం బ్యానర్ చెక్ ను అందజేశారు.ఈ సందర్భంగా జడ్జి అన్వర్ భాషా మాట్లాడుతూ స్పెషల్ లోక్ అదాలత్ లో ఎంవీఓపీ కేసులు, ల్యాండ్ ఇష్యూస్ మీద స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహించినట్టు తెలిపారు. ఇందులో ఓ ఎంవీఓపీ కేసును రూ 84.50 లక్షల రూపాయలతో పరిష్కరించినట్టు తెలిపారు. ఈ మేరకు బ్యానర్ చెక్ ను కూడా అందజేసినట్టు చెప్పారు. ప్రత్యేక లోక్ అదాలత్ ను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

సెమిస్టర్ -2 పాఠ్యపుస్తకాలు పంపిణీ

బి. ఎన్. కండీగా, జూలై 22, మనం న్యూస్: మండలం కలివేటు జడ్పీ హైస్కూల్లో ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి జగనన్న విద్యాకానుకలో భాగంగా సెమిస్టర్-2 పాఠ్య పుస్తకాలను మండలంలోని కల్లివెట్టు ఉన్నత పాఠశాలలో శనివారం మండల విద్యాశాఖ అధికారి రవీంద్రనాథ్ విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి సెమిస్టర్ పూర్తయిన అనంతరం రెండవ సెమిస్టర్ ప్రారంభమవుతుందని ముందస్తుగా ఇస్తున్న ఈ పుస్తకాలను విద్యార్థులు చిరిగిపోకుండా భద్రంగాఉంచుకునిఉపయోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సిద్ధారెడ్డి

నల్లచెరువు, జులై 22, మనం న్యూస్ : నల్లచెరువు మండలం తవలంమర్రి గ్రామ సచివాలయం నందు, శనివారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో కదిరి శాసనసభ్యులు డాక్టర్ పివి సిద్ధారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కి ప్రజలు పెద్ద ఎత్తున ఘనస్వాగతం పలికారు. తవలం మర్రి సచివాలయం పరిధిలో పలువురు ఎమ్మెల్యేను దశ్యాలవులతో సన్మానించి తమ కతజ్ఞతలు చాటుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో జూలై నెల ఒకటో తేదీ నుండి నిర్ణీత తేదీల నందు రాష్ట్రవ్యాప్తంగా సచివాలయాల పరిధిలో నిర్వహించబడుతున్న జగనన్న సురక్ష కార్యక్రమం జూలై 31 వ తేది వరకు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఏమనగా ప్రభుత్వం అందజేస్తున్నటువంటి సేవలను ఉచితంగా పంపిణీ చేయడంతో పాటు ప్రభుత్వ అధికారులు నిర్ణయితేదీ నాడు సచివాలయం నందు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలన్నారు. నిర్ణీత తేదీ కంటే మునుపే వాలంటీర్ ప్రతి గడపను సందర్శించి ప్రజా అవసరాలను నమోదు చేయడం, నమోదు చేసినటువంటి వాటిని జగనన్న సురక్ష కార్యక్రమం నాడు ప్రజలకు అందజేయడం జరుగుతున్నది అన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పాలన ను గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థల ద్వారా వాలంటీర్ ద్వారా ప్రజల ఇంటి వద్దకే పథకాలు చేర్చారన్నారు. నిరంతరం ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజలతో ఉండే విధంగా రాష్ట్రంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారన్నారు. వీటన్నిటిని చూసి ఎక్కడ మనం కనుమరుగైపోతామేమో అన్న భయంతో దుష్ట చతుష్టయాలు జగనన్న పై లేనిపోని అబద్ధాలను పదేపదే చెబుతూ నిజం చేయాలని చూస్తున్నారన్నారు. ప్రజలు వీటిని గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే 1050 మంది లబ్ధిదారులకు వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ రమణారెడ్డి , ఎంపీడీఓ శకుంతల, తహసిల్దార్ రవికుమార్, వైస్ ఎంపీపీ నారాయణస్వామి, జే సి ఎస్ కన్వీనర్ రాజశేఖర్ ,సింగిల్ విండో అధ్యక్షుడు కే.జయచంద్ర రెడ్డి, తవలం మరి సర్పంచ్ కష్టారెడ్డి, పంతులచెరువు సర్పంచ్ రమణారెడ్డి సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీనాథ్ రెడ్డి,మాజీ ఎంపిటీసీ లక్ష్మీపతి యాదవ్, పంచాయితీ కార్యదర్శి విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ బోలె సుధాకర్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గహసారథులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలయ నిర్వహణలో టీటీడీ ప్రపంచానికే దిక్సూచి

- వారణాసిలో ఆలయాల నిర్వహణపై అంతర్జాతీయ సమ్మేళనంలో టీటీడీ ఈవో ధర్మారెడ్డి

వారణాసి/తిరుపతి(టీటీడీ),జూలై 22, మనం న్యూస్: ఆలయ నిర్వహణకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానములు(టీటీడీ) ప్రపంచానికే దిక్సూచిగా నిలుస్తోందని టీటీడీ ఈవో ధర్మారెడ్డి వెల్లడించారు. ఆలయ నిర్వాహకుల దృఢ నిశ్చయం, లక్ష్యం, చిత్తశుద్ధి, భక్తి దేవాలయాల పరిపాలన, అభివృద్ధికి ఖచ్చితంగా ఉపయోగపడతాయని అన్నారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని వారణాసిలోని రుద్రాక్ష్ కన్వెన్షన్ సెంటర్లో శనివారం నుండి మూడు రోజుల పాటు జరిగే అంతర్జాతీయ దేవాలయాల సమ్మేళనంలో ఈవో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 30 దేశాలకు చెందిన వివిధ హిందూ దేవాలయాల నిర్వాహకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రపంచ ప్రఖ్యాతిచెందిన పుణ్యక్షేత్రమైన తిరుమలకు వచ్చే లక్షలాది మంది భక్తులకు టీటీడీ కల్పిస్తున్న వసతులు, ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలు, ఆలయ నిర్వహణకు సంబంధించిన పాలనా వ్యవస్థపై ఈవో అరగంటపాటు అందించిన పవర్పాయింట్ ప్రజెంటేషన్ నిర్వాహకుల దృష్టిని ఆకర్షించింది. ఈ సందర్భంగా ఈవో ప్రసంగిస్తూ యాత్రికులకు శ్రీవారి దర్శనం, వసతి, తలనీలాలు, లడ్డూల తయారీ తదితర అంశాల్లో టీటీడీ ప్రపంచంలోనే మొదటి స్థానంలో నిలుస్తోందన్నారు. సమర్థ నిర్వహణ వల్లనే ఇది సాధ్యమైందని తెలిపారు. ఆలయం పవిత్రంగా ఉండాలని, చక్కటి పరిశుభ్రత పాటించాలని, భక్తులకు మంచి దర్శనం, వసతులు కల్పించాలన్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా విద్య, వైద్యం, అన్నదానం, వేద సంస్కృతి పరిరక్షణ చేపట్టాలన్నారు. టీటీడీ ఇలాంటి కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తోందని వివరించారు. స్విట్జర్లాండ్, సింగపూర్ లాంటి దేశాల తరహాలో తిరుమలలో పారిశుద్ధ్యం ఉందన్నారు. పురాతన ఆలయాల పునరుద్ధరణకు, మతమార్పిడులను అరికట్టేందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రాంతాల్లో నూతన ఆలయాల నిర్మాణం కోసం శ్రీవాణి ట్రస్టును ప్రారంభించామని తెలిపారు. ఇప్పటివరకు 170 పురాతన ఆలయాల పునరుద్ధరణకు ఆర్థిక సాయం అందించామని, 300 ఆలయాల నిర్మాణం పూర్తయిందని, దాదాపు రెండు వేల ఆలయాలు వివిధ దశలో ఉన్నాయని చెప్పారు. భక్తులు

దాదాపు 900 కోట్ల రూపాయలు శ్రీవాణి ట్రస్టుకు విరాళాలు అందజేశారని, ఇప్పటివరకు 330 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని వివరిం చారు. ఈ ట్రస్టుకు రూ. 10 వేలు విరాళం అందించిన దాతలకు ఒక బ్రేక్ దర్శనం టికెట్ అందజేస్తున్నామన్నారు. శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం ఏడాదిన్నర కిందట ప్రారంభించామన్నారు. ఇప్పటివరకు 1600కు పైగా గుండె శస్త్రచికిత్సలు, నాలుగు గుండె మార్పిడి శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించామని తెలియజేశారు. చిన్నపిల్లలకు కార్డియాలజీతోపాటు ఇతర విభాగాలతో సూపర్ స్పెషా లిటీ ఆస్పత్రి నిర్మాణం జరుగుతోందని, డిసెంబర్ నాటికి అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. టీటీడీ ఆధ్వర్యంలో 71 ఆలయాలు, 11 ట్రస్టులు, 14 ఆసుపత్రులు, 35 విద్యాసంస్థలు, 9 వేద పాఠశాలలు, నాలుగు గోశాలలు, 300 కళ్యాణ మండపాలు, 10 ధార్మిక సంస్థలు, నాలుగు భాషల్లో శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్, అనాథ పిల్లల కోసం బాలమందిరం, రెండు మ్యూజియంలు ఉన్నాయన్నారు. శ్రీవారి దర్శనార్థం వచ్చే తోటి భక్తులకు సేవలందించేందుకు 2000 సంవత్సరంలో శ్రీవారి సేవ విభాగాన్ని ప్రారంభించామని, ఇప్పటివరకు 14 లక్షల మంది సేవకులు నమోదయ్యారని తెలిపారు. ఇతర ఆలయాలు కూడా శ్రీవారి సేవ వ్యవస్థను ప్రారంభించాలని సూచించారు. శ్రీవారికి నైవేద్యం కోసం రసాయనాలు, పురుగుమందులు లేని గో ఆధారిత ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను విని యోస్తున్నామని తెలిపారు. ఇతర ఆలయాల్లో కూడా ఈ ఉత్పత్తులను వినిగించాలని కోరారు. కోవిడ్ మహమ్మారి విజృంభించినప్పటి నుంచి శ్రీనివాస కళ్యాణం, వేంకటేశ్వర వైభవోత్సవాలు, గుడికో గోమాత కార్యక్రమం, విషూచిక మహామంత్రంతో పారాయణాలు ప్రపంచ భక్తులదృష్టిని ఏవిధంగా ఆకర్షించాయోవివ రించారు. అంతకుముందు, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగత్ తన ప్రసంగంలో శ్రీవాణి ట్రస్ట్ ఆధ్వర్యంలో వెనుకబడిన ప్రాంతాల్లో నూతన ఆలయాల నిర్మాణం, శిథిలావస్థలో ఉన్న ఆలయాల పునరుద్ధరణను పెద్ద ఎత్తున చేపట్టినందుకు టీటీడీని ప్రశంసించారు. టీటీడీ ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలపై ప్రశంసలు కురిపించారు. అనంతరం ఈవో ఎవి ధర్మారెడ్డిని సమ్మేళనం చైర్మన్ ప్రసాద్ మినేష్ లాడ్, టెంపుల్స్ కనెక్ట్ వ్యవస్థాపకులు గిరిష్ కులకర్ణి శాలువా, మెమెంటోతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో చెన్నై స్థానిక సలహా మండలి అధ్యక్షులు శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

జగన్ అనుచరుల రాసలీలలు ఆధారాలతో బయట పెడతాం

- జనసేన వినుత కోటా

శ్రీకాళహస్తి, జూలై 22, మనం న్యూస్ : బెంగుళూరు ప్యాలెస్ లో సీఎం జగన్మోహన్ రెడ్డి, ఆయన మంత్రులు, ఎమ్మెల్యేలు సాగిస్తున్న రాసలీలలను ఆధారాలతో సహా బయటపెడతామని జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇంచార్జి వినుత కోటా ఉద్ఘాటించారు. సీఎం హోదాలో ఉన్న వ్యక్తి ప్రజా విధానాలపై కాకుండా జనసేనాని పవన్ వ్యక్తిగత విషయాలపై మాట్లాడటం సిగ్గుచేటనీ, ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు. జనసేన నియోజకవర్గ ఇంచార్జి వినుత శనివారం స్థానిక శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. వెంకటగిరి నేతన్న నేస్తం సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ ప్రజా విధానాలపై కాకుండా పవన్ పై అనుచిత వ్యాఖ్యలు చెయ్యడాన్ని తీవ్రంగా ఖండించారు. పవన్ కల్యాణ్ వాలంటీర్ వ్యవస్థ ద్వారా వైసీపీ పార్టీ సేకరిస్తున్న సమాచారం ఎక్కడికి వెళుతుంది డేటా ఎక్కడ స్టోర్ చేస్తున్నారు,ఈ వ్యవస్థకి అధిపతి ఎవరు,వారు తప్పు చేస్తే బాధ్యత ఎవరు వహిస్తారు అని ప్రశ్నించారు.వారి ద్వారా ప్రజలకి సంబంధించిన సెన్సిటివ్ డేటా కొంత మంది నేరగాళ్లకు వెళుతుందన్నారు.రాష్ట్రంలో మహిళలకి ఇబ్బంది కలుగుతుందని మాట్లాడితే రాష్ట్ర ముఖ్యమంత్రి సమాధానం చెప్పలేక పవన్ వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడి ఎదురు దాడి చేయడం సిగ్గుచేటన్నారు. జగన్ ప్రభుత్వం అంత పారదర్శకంగా వాలంటీర్ వ్యవస్థను నడుపుతుంటే అడిగిన ప్రశ్నలకి సమాధానం చెప్పాలే కానీ, ఇలాంటి చిల్లర మాటలు మాట్లాడటం ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తికి తగదన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణించినప్పుడు జగన్ రెడ్డి కలకత్తాలో ఏం చేస్తున్నారనీ, ఎవరితో మీటింగ్లో ఉన్నారో తెలుసని చెప్పారు. బెంగళూరు ప్యాలస్‌లో జగన్, ఆయన మంత్రులు జరిపే రాసలీలలు గురించి కూడా మాకు తెలుసనీ అవి బయటకు రాకుండా ఓ కర్ణాటక మంత్రికి రూ.200 కోట్లు ముడుపులు ఇచ్చారనీ వాటిని ఆధారాలతో సహా బయట పెడతామని స్పష్టం చేశారు. జగన్ రెడ్డి విధాన పరంగా మాట్లాడకుండా, ఓటమి భయంతో చిల్లర మాటలు మాట్లాడుతున్నాడని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి అంటే అందరికీ ఆదర్శంగా ఉండాలే కానీ, ఈ స్థాయి దిగజారుడు మాటలు మాట్లాడం సహేతుకం కాదన్నారు. జగన్ రెడ్డి వ్యక్తిగత జీవితం గురించి కూడా జనసేన పార్టీ దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయనీ, కానీ సంస్కారం వాటిని బయట పెట్టకుండా అడ్డుపడుతుందని తెలిపారు.

కొందరు వాలంటీర్లు మహిళలను చెరబట్టిన ఉదంతాలు రాష్ట్రంలో కోకొల్లలుగా బయటకు వస్తున్నా పట్టించుకోని సీఎం, ఆ వ్యవస్థను ప్రశ్నించిన పవన్ పై మాత్రం వ్యక్తిగతంగా మాట్లాడుతూ ప్యాకేజీ స్టార్, మూడు పెళ్లిళ్లు, దత్త పుత్రుడు అంటూ వ్యాఖ్యానించడం హేయమన్నారు. వాలంటీర్ల ద్వారా ప్రజలకి ఎంత నష్టం జరుగుతుందో తెలపడంతో వీళ్ళ గుట్టు రట్టయిందని జీర్ణించుకోలేక ఇలాంటి వ్యాఖ్యలు చేశారని తెలిపారు. మళ్లీ ఇలాంటి వ్యాఖ్యలు కొనసాగిస్తే ధీటుగా చీకటి పనులు బయట పెడతానని హెచ్చరించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు కొట్టే సాయి ప్రసాద్, దండి రాఘవ య్య, కొప్పల గోపి, కిరణ్ కుమార్, కావలి శివ కుమార్, ముని కుమార్, గణేష్, మాధవ మహేష్, నితీష్ కుమార్, వెంకటరమణ, చిరంజీవి, కృష్ణ కోనేటి తదితరులు పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

ఉరవకొండ, జులై 22, మనం న్యూస్ : మణిపూర్ లో మహిళల నగ్నంగా ఊరేగించిన ఘటనలో పాల్గొన్న నిందితులను కఠినంగా శిక్షించాలని శనివారం ఉరవకొండలో సీపీఐ,ఏఐ ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేస్తూ మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ పార్టీ తాలూకా కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో మహిళలపై జరిగిన ఘటన సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు. గత రెండు నెలల రాష్ట్రంలో మహిళలు, గిరిజనులు, దళితులు, మైనారిటీలు, ప్రార్థనా మందిరాలపై జరుగుతున్న దాడులను అరికట్టాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కళ్ళప్పగించి చూస్తున్నాయని విమర్శించారు. మణిపూర్‌లో బీజేపీ ప్రభుత్వం అండతో దోపిడీలు, దొమ్మీలు, అత్యాచారాలు జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే దాదాపు 150 మంది ఈ ఘర్షణలో మతి చెందారని ఈ సంఘటనలు అన్జు

జగనన్న సురక్ష పథకంతో ప్రజల కళ్ళల్లో ఆనందం కనిపిస్తోంది

- కమిషనర్ బాలాజీ నాయక్

శ్రీకాళహస్తి, జూలై 22, మనం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జగనన్న సురక్ష పథకంతో ప్రజల్లో ఆనందం కనిపిస్తోందని మున్సిపల్ కమిషనర్ బాలాజీ నాయక్ అన్నారు. శనివారం శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీ 30,31 వార్డుల్లో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ బాలాజీ నాయక్, శ్రీకాళహస్తి మార్కెట్ చైర్మన్ మధు రెడ్డి, శ్రీకాళహస్తి మాజీ చైర్మన్ వయ్యాల కృష్ణారెడ్డి, కన్వీనర్లు: జి. భాస్కర్, జి. శాంతి ఆధ్వర్యంలో లబ్ధిదారులకి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముగ్గురు అతిథులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు మరింత చేరువుగా వారి కష్టాన్ని తీర్చుటకు సచివాలయలను పెట్టిన 100కి 95 శాతం పూర్తి అవుతున్న ఇంకా ఆ పేద బడుగు బలహీనవర్గాలకు సంక్షేమ పథకాలు, సర్టిఫికేట్లు అందని వారికి మరింత మంచిని చేయాలనే లక్ష్యంతో సచివాలయంకి లబ్దిదారులు వారి సమస్యలు చెప్పుకోలేని ఇంకా ఉన్నారేమో అని గ్రహించి ప్రజలకు మరింత చేరువ చేయాలనే ధ్యేయంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. జగనన్న సురక్ష అర్హులైనవారికి సర్టిఫికెట్లు సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రతి సచివాలయంలో ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తుందని ఆయన అన్నారు. ఈ సచివాలయం పరిధిలో 502 మంది అప్లికేషన్లు పెట్టుకుంటే 433 మందికి పంపిణీ చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సచివాలయం ఇన్చార్జి మల్లికార్జున్ గౌడ్ తిరుకాల, మున్నా రాయల్, ఆర్కాడు శంకర్, మాజీ కౌన్సిలర్ మద్దు గోపాల్, దాము రెడ్డి, కరుణాకర్ రెడ్డి, హేమంతు, కార్తీక్, శ్రీరాములు, శ్రీనివాసులు రెడ్డి, డి ,ఈ లలిత, బాలచంద్ర యాదవ్, శ్రీనివాసులు, గ్రామ సచివాలయాల సిబ్బంది, వాలంటరీలు, గృహసారథులు, వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

కంప్యూటర్ ప్రోఫిషియన్సీ పరీక్షను పకడ్బందీగా నిర్వహించండి

- డి ఆర్ ఓ

చిత్తూరు,జూలై 22,మనం న్యూస్ : ఈ నెల 27 న నిర్వహించే కంప్యూటర్ ప్రొఫిషియెన్సీ పరీక్ష ను పకడ్బందీ గా నిర్వహించాలని డీఆర్వో రాజశేఖర్ అన్నారు.శనివారం డిఆర్ఓ చాంబర్‌లో కలెక్టరేట్ లో పలు శాఖల అధికారులతోమరియు సంబంధిత అధి కారులతోకంప్యూటర్ ప్రొఫిషియెన్సీ పరీక్ష నిర్వహణపై సమీక్షనిర్వహించారు.ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడు తూ రెవెన్యూ శాఖలోని జూనియర్ అసిస్టెంట్, కంప్యూటర్ సహాయకుల పోస్టుల భర్తీ కి గ్రూప్ 4 మెయిన్స్‌లో ఎంపికైన అభ్య ర్థులకు పరీ

అమ్మవారి దీవెనలు మాకందరికి ఉండాలి

నందికొట్కూర్ టౌన్, జులై 22, (మనం న్యూస్) : అమ్మవారి దీవెనలు మా అందరికీ దీవించాలని కోరడం జరిగిందని నందికొ ట్కూరు మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి శనివారం నాడు అమ్మవారి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు...అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి. శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన, వైసిపి సీనియర్ నాయకులు ,మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి.నందికొట్కూరు నందికొట్కూరు పట్టణంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి పుట్టినరోజు వేడుకల్లో భాగంగా వైసీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి చౌడేశ్వరి ఆలయంలో అమ్మవారిప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన చౌడేశ్వరి దేవి ఆలయం చేరుకోగానే ఆలయ పూజారులు ఆలయ కమిటీ నిర్వాహకులు పూర్ణకుంభంతో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి ప్రత్యేక పూజా కార్యక్రమం పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరంఆయనకు ఆలయ పూజారులు అమ్మవారి పూలమాలతో దుశాల్వతో సన్మానించి,అమ్మవారి తీర్థ ప్రసాదాలు, ఆశీర్వచనాలు అందించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు చైర్మన్ రవీంద్రబాబు ఆధ్వర్యంలో వైసీపీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామిని పూలమాల దుశాల్వతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ త్వరలోనే ప్రత్యేకంగా మీ అందరి సమక్షంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేస్తానని ప్రస్తుతం అమ్మవారి పూజ కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చాను కావున ఇప్పుడు ఏమి మాట్లాడలేను అమ్మవారి దర్శనమే ప్రత్యేక ఆశీస్సులు అని ఈ సందర్భంగా తెలుపుతూ... అమ్మవారి ఆశీస్సులతో నందికొట్కూరు నియోజకవర్గ ప్రజలు రైతులు అందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారిని వేడుకున్నట్లు మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి అన్నారు. అమ్మవారి ఆశీస్సులకోసము, నన్ను ఆదరించిన నియోజకవర్గ ప్రజల యొక్క సంక్షేమం బాగుండాలని చౌడేశ్వరి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజల నిమిత్తమై రావడం జరిగిందన్నారు. శ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఆశీస్సులు రైతన్నలకు, రైతు కూలీలకు ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, ముస్లిం మైనార్టీ నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో పాడిపం టలతో సుఖంగా జీవించేలా వర్ధిల్లెల దీవెనలు ప్రసాదించాలని శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మ వారిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు నందికొట్కూరు వైసిపి యువ నాయకులు సీనియర్ నాయకులు లబ్బి వెంకటస్వామి వచ్చిన సమావేశం తెలుసుకున్న వెంటనే పది నిమిషాల్లో అందరూ రావడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ,ఆలయ కమిటీ నిర్వాహకులు ,మిడుతూరు నాగిరెడ్డి ,కిరాణం మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు మన్సూర్ భాష , ఉమ్మడి జిల్లా మైనార్టీ జోనల్ ఇంచార్జ్ అబుబకర్ ,వైవి రమణ, భాస్కర్ రెడ్డి, ఆర్టీ శ్రీను ,కొప్పుల సత్యనారాయణ కౌన్సిలర్ నాయబ్, సుధాకర్, లాయర్ భాస్కర్ ,అంజి, కాటేపోగు నాగసురేష్ దొలతు,లడ్డు సంజన్న, ఏసన్న, కమ్యూనిస్టు నాయకులు మజీదు, లాజరేసు, లబ్బి అభిమానులు వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

15 ఏళ్ల నుంచి రేషన్ కార్డు ఇవ్వలేదని అధికారులను నిలదీసిన వడ్డే కష్ణమ్మ

జూపాడు బంగ్లా, జులై 22, (మనం న్యూస్) : మండల పరిధిలోని తరిగోపుల గ్రామంలో. శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు ఆ కార్యక్రమంలో అధికారులను 15 ఏళ్ల నుంచి రేషన్ కార్డు కావాలని కార్యాలయాల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగిన నాకు రేషన్ కార్డు మంజూరు చేయలేదనీ తరిగోపుల గ్రామానికి చెందిన వడ్డే కష్ణమ్మ అధికారుల ముందు బోరున తమ ఆదను విలపించారు అందుకు అధికారులు ముందుగా ప్రస్తుతం జీవో లేదంటూ అంటూనే అధికారులు ఆధార్ కార్డు ఇచ్చి మళ్ళీ తిరిగి దరఖాస్తు చేసుకోమని మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ బి పుల్లయ్య యాదవ్ ఆమెకు హామీ ఇచ్చారు ఇప్పుడైనా రేషన్ కార్డు ఇచ్చి తమ సమస్యను పరిష్కరించాలని ఆమె కోరారు గ్రామంలో రహదారులు నిర్మించాలని గ్రామస్తులు కోరారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో సుబ్రహ్మణ్య శర్మ గ్రామ వాలంటీర్లు గ్రామ సచివాలయ సిబ్బంది వివిధ శాఖల అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి బస్సు కోసం రాస్తారోకో

జూపాడుబంగ్లా, జులై 22, (మనం న్యూస్) : విద్యార్థి బస్సు కోసం మండ్లెం గ్రామానికి చెందిన విద్యార్థులు ప్రజలు కేజీ రోడ్డుపై గంటపాటు రాస్తారోకో ధర్నా నిర్వహిస్తుండగా అంతలోనే సిపిఐ జిల్లా నాయకులు రమేష్ బాబు విద్యార్థుల దగ్గరికి చేరుకొని వారికి మద్దతు తెలిపి విద్యార్థులకు బస్సు ఏర్పాటు చేసేందుకు కషి చేస్తానని చెప్పారు అంతలోనే జూపాడు బంగ్లా మండలం తాసిల్దార్ బి. పుల్లయ్య యాదవ్ విధులకు వస్తుండగా ధర్నా చేస్తున్న విద్యార్థులను కలుసుకొని వారి పరిస్థితిని తెలుసుకొని వెంటనే నందికొట్కూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ తో మాట్లాడి విద్యార్థులకు బస్సు సౌకర్యం తప్పకుండా చేస్తామని చెప్పడం జరిగింది. ఆ విధంగా తెలుపగానే విద్యార్థులు ధర్నా నిర్వహింప చేశారు.

విద్యను సమాజ హితం కోసం వినియోగించాలి

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. విశ్వవిద్యాలయ స్థాయిలో మీరు నేర్చుకున్న మీ వృత్తిని గౌరవంగా మరియు పశువైద్య వైద్య నీతి సూత్రాలకు అనుగుణంగా వృత్తిపరమైన జ్ఞానం నిరంతర సమాజ అభివృద్ధిని జీవితకాల బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51ఏ (జి) అడవులు, సరస్సులు, నదులు మరియు వన్యప్రాణులతో సహా సహజ పర్యావరణాన్ని రక్షించడం మరియు మెరుగుపరచడం, జీవుల పట్ల కరుణ కలిగి ఉండటం భారత పౌరులపై విధిగా ఉంచుతుందనే విషయం మీరు గ్రహించాలని అన్నారు. ఒక దేశం యొక్క గొప్పతనాన్ని మరియు దాని నైతిక పురోగతిని దాని జంతువులను చూసే విధానాన్ని బట్టి అంచనా వేయవచ్చు అన్న మహాత్మాగాంధీ మాటలను గుర్తుచేసుకోవడం ఎంతైనా అవసరమన్నారు. మానవ-జంతు సంబంధాలు హరప్పా నాగరికత నాటివి, పశువుల పెంపకం అనేది ప్రాచీన భారతదేశంలోని శతాబ్దాల నాటి, అమూల్యమైన ఈ సంప్రదాయంపెంపుడు జంతువులతో ముడిపడి ఉన్నాయని, జంతువుల పట్ల అహింసను ప్రబోధించిన బుద్ధుడు మరియు మహావీరుల కంటే ముందు మౌర్యుల యుగం (క్రీ.పూ. 322-232)లో పశుపోషణ గొప్ప పురోగతిని సాధించిందని చరిత్ర చెబుతున్నదని, మొదటి పశువైద్యశాల అశోకుని హయాంలోనే ఉందని వివరించారు. భారతదేశం అత్యధిక పాల ఉత్పత్తిదారుగానూ ప్రపంచంలోనే గుడ్ల ఉత్పత్తిలో 3, పౌల్ట్రీ మాంసం ఉత్పత్తిలో 6వ స్థానంలో ఉందని అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాల ఉత్పత్తిని పెంపొందించడానికి మరియు పాడి రైతులను స్వయం సమృద్ధి చేయడానికి, ముఖ్యంగా గ్రామీణ మహిళలచే నిర్వహించబడుతున్న పాల సహకార సంఘాలను ప్రోత్సహించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమూల్తో ఒక ఎంఓయు కుదుర్చుకున్నందుకు నేను చాలా సంతోషిస్తున్నాన్నారు. అలాగే తిరుమల తిరుపతి దేవస్థానం ఆవు ఆధారిత సహజ వ్యవసాయానికి మద్దతు ఇస్తోంది, దేవతలకు నైవేద్యాలు మరియు భక్తులకు ప్రసాదాలు తయారు చేయడంతో సహా దాని మొత్తం అవసరాల కోసం సేంద్రీయ ఉత్పత్తులను మాత్రమే కొనుగోలు చేసి ప్రకృతి వ్యవసాయం చేసేలా రైతులను ప్రోత్సహించేందుకు టీటీడీ ఎద్దులు, ఆవులను విరాళంగా అందజేసి, రసాయనాలు, పురుగుమందులు లేని సేంద్రియ ఉత్పత్తులను రైతుల నుండి కొనుగోలు చేస్తూ టీటీడీ కూడా దేశీ ఆవులను రక్షించేందుకు, ప్రోత్సహించేందుకు శ్రీకారం చుట్టడం శుభ పరిణామమని కొనియాడారు. శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ విశ్వవిద్యాలయం 2023లో దేశంలోని వ్యవసాయ విశ్వవిద్యాలయాలలో ఎన్ఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో 31వ స్థానంలో నిలిచిందని, అధ్యాపకులు మన రాష్ట్రంలోని రైతు భరోసా కేంద్రాలకు సింగిల్ విండో అవుట్లెట్లుగా సేవలందిస్తున్నారని మరియు వ్యవసాయం మరియు అనుబంధ రంగాల అభివృద్ధి మరియు అభివృద్ధిలో సమగ్రమైన రీతిలో సహకరిస్తున్నారని తెలుసుకున్నందుకు నేను సంతోషిస్తున్నానని అన్నారు.నేటి ముఖ్య అతిథిగా కేరళ వెటర్నరీ అండ్ యానిమల్ సైన్సెస్ యూనివర్శిటీ వైస్-ఛాన్సలర్ ప్రొ.ఎం.ఆర్.శశీంద్రనాథ్, శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్. వి.పద్మనాభ రెడ్డి, మేనేజ్మెంట్ బోర్డ్ సభ్యులు, అకడమిక్ కౌన్సిల్ సభ్యులు, యూనివర్సిటీ అధికారులు, అధ్యాపకులు, నేటి సమ్మేళన గ్రహీతలు వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు అన్నారు.ఈ స్నాతకోత్సవంలో 222 బీ.వి.యస్సీ, 37 బి.టెక్ (డైరీ టెక్నాలజీ), 102 పి.జి, 5 పి.హెచ్.డి డిగ్రీలతో పాటు ప్రతిభ కనబరచిన విద్యార్థినీ విద్యార్థులకు 35 బంగారు పతకాలు, 2 రజిత పతకాలు, 1 క్యాష్ బహుమతి, అధ్యాపకులు అవార్డులను అందుకున్నారు.

విత్తన దుకాణాలను తనిఖీ చేసిన అధికారులు

గోనెగండ్ల, జూలై 22, (మనం న్యూస్) : మండల కేంద్రమైన గోనెగండ్ల లో శనివారం నాడు విత్తన దుకాణాలను జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ వెంకటేశ్వర్లు,ఎమ్మిగనూరు ఏ డీఏ ఎస్ ఎమ్ డి ఖాద్రి మరియు అగ్రికల్చర్ ఆఫీసర్ శశిధర్ రెడ్డిలు తనిఖీ చేశారు. తనిఖీలలో భాగంగా వారు మాట్లాడుతూ డీలర్స్ అందరికి తప్పనిసరిగా ఫారం సి, సోర్స్ సర్టిఫికెట్స్ ను తప్పనిసరిగా ఉంచుకోవాలి. అలాగే ప్రతి రోజు ధరల పట్టికను ప్రతి రోజు అప్ డేట్ చేసుకోవాలి. ప్రతి రైతుకు బిల్లు తప్పనిసరిగా ఇవ్వాలి. బిల్లుపై రైతు సంతకం తప్పనిసరిగా తీసుకోవాలి. ఎటువంటి పరిస్థితిలో కూడా ఎంఆర్‌పికి మించి అమ్మరాదు. ప్రతినెలా 5వ తేదీ లోపు క్రయ విక్రయాల నివేదిక తప్పనిసరిగా సమర్పించాలి అని సూచనలు ఇచ్చారు.ఈ నిబంధనలు పాటించని విత్తన అమ్మకం దారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తనిఖీలలో భాగంగా గోనెగండ్ల లోని ధరణి ఏజెన్సీస్, బడేసావాలి ట్రేడర్స్, ముబారక్ ట్రేడర్స్, వేదశ్రీ ట్రేడర్స్‌ను అలాగే గోనెగండ్ల కైరవాడిలోని వైష్ణవి ట్రేడర్స్ లను తనిఖీ చేసారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

మహానంది, జులై 22, మనం న్యూస్ : పార్టీలకతీతంగా అర్హులైనటువంటి ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయడమే వైసిపి వుద్యేశమని శ్రీశైలనియోజక వర్గపు శాసన సభ్యులు శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. శనివారంనాడు మహానంది మండలం గోపవరం గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే శిల్పా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గతంలో ప్రభుత్వం నుంచి ఏదైనా ఒక పథకం అందాలంటే పేదవాని కష్టాలు ఆ జన్మభూమి కార్యక్రమాలకు తెలుసన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజలకు నేరుగా ఇంటివద్దకే పథకాలు అందేలా చర్యలు చేపట్టారని తెలిపారు. సంక్షేమ పథకాలు చూసి పక్క రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్ ఆచారణను పాటిస్తుంటే కడుపులో మంట పుట్టి నోటికి వచ్చినట్లు విపక్షాలు మాట్లాడుతున్నా యని తెలిపారు. అనంతరం అర్హులైనటు వంటి వారికి వివిధ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గపు సమన్వయ కర్త శిల్పా భువనేశ్వర రెడ్డి, తహశీల్దార్ జనార్దన్ శెట్టి, డిటి శ్రీనివాసులు, ఎంపిడిఓ శివనాగజ్యోతి, సర్పంచ్ సుదర్శనం, జడ్పిటిసి మహేశ్వర రెడ్డి, మహానందీశ్వర దేవస్థానం చైర్మన్ మహేశ్వర రెడ్డి, వైసీపీ నాయకులు అశోక్ రెడ్డి, పుల్లయ్య యాదవ్, కష్ణారెడ్డి, అంగన్వాడీ సూపర్వైజర్ కవిత, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పని సర్దుబాటు ఉత్తర్వులను తక్షణమే ఉపసంహరించుకోవాలి

గడివేముల, జూలై 22, (మనం న్యూస్) : ఉమ్మడి కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి ఇచ్చిన ఉపాధ్యాయుల పనిచేర్దుబాటు ఉత్తర్వులను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఏపీటీఎఫ్ 1938 రాష్ట్ర కార్యదర్శి నగిరి శ్రీనివాసులు నంద్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి. మాధవస్వామి, కే సాంబశివుడు జిల్లా విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేశారు. శనివారము స్థానిక జిల్లా కార్యాలయంలో జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో అన్ని సబ్జెక్టులలో పాఠశాల సహాయకుల పని సర్దుబాటు ఉత్తర్వులను నేడు ఇవ్వడం జరిగిందని, ఎలాంటి కౌన్సిలింగ్ లేకుండా నేరుగా ఉత్తర్వులు ఇవ్వడం నిబంధనలు విరుద్ధమని వారన్నారు. 60 సంవత్సరం వయస్సు గల ఉపాధ్యాయులకు బదిలీలలో మినహాయింపు ఇస్తారని అలాంటి వారికి కూడా ఎలాంటి మినహాయింపులు లేకుండా పని సర్దుబాటులో పేరు తో సుదూర ప్రాంతాలకు బదిలీ చేస్తే వారు ఇబ్బందులు పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. పని సర్దుబాటు నిబంధనల మేరకు పనిచేసే మండలంలో గాని లేక పక్క మండలంలో గాని ఉత్తర్వులు ఇవ్వాల్సి ఉండగా ఏకంగా డివిజను, జిల్లాలు దాటి ఉత్తర్వులు ఇవ్వడాన్ని ఏపీటీఎఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని వారు తెలిపారు. విద్యార్థి నిష్పత్తి ఆధారంగానే బదిలీలు, పదోన్నతులు జరిపి ఆ స్థానాల్లో ఉపాధ్యాయులు చేరి ఇంకా జీతాలు కూడా తీసుకోలేదని, అంతలోపే నిబంధనలకు విరుద్ధంగా నేడు విడుదల చేసిన పని సర్దుబాటు ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని లేని పక్షంలో ఏపీటీఎఫ్ పక్షాన ఆందోళన కార్యక్రమాలను చేపడతామని వారు హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి డిఎస్సి ద్వారా కొత్త నియామకాలు చేపట్టి విద్య రంగాన్ని కాపాడాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో జిల్లా నాయకులు మల్లెల పుల్లయ్య, మానపాటి రవి, ఆవుల మునిస్వామి, ఎం పవన్ కుమార్, నగిరి వెంకటేశ్వర్లు, గోపాలరావు, మద్దిలేటి, కష్ణమూర్తి ,మహబూబ్ బాషా, నరసింహులు, వెంకటరమణ, నాగన్న, బాలస్వామి ,రమేష్, వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

నాడు నేడు నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టాలి

● వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి..సిపిఐ

జూపాడుబంగ్లా, జూలై 22, (మనం న్యూస్) : మండల పరిధిలోని, పారుమంచాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎలాంటి పనులు చేపట్టకుండా కనీసం బేస్ మట్టం కూడా వేయకుండా ఆరు లక్షల రూపాయలు మెటీరియల్ పేరుతో డ్రా చేసి నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని తక్షణమే సంబంధిత బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని సిపిఐ జిల్లా నాయకులు ఎం.రమేష్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. శనివారం పారుమంచాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నాడు నేడు పనులను పరిశీలించి అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల ఆధునికరణ లో భాగంగా విడుదల చేసిన నాడు నేడు పనులు పారు మంచాల జిల్లా పరిషత్ హైస్కూల్లో ప్రారంభం కూడా కాలేదని అన్ని పాఠశాలల్లో పనులు పూర్తి అవుతున్న అక్కడ పనిచేసిన సిబ్బంది నిధులు డ్రా చేశారు తప్ప కనీసం బేస్ మట్టం కూడా వెయ్యలేదన్నారు.. ఇసుక కంకర అక్రమార్కుల పాలు అయిందన్నారు. సంబంధిత ప్రధానోపా ధ్యాయురాలు ఇంజనీరింగ్ అసిస్టెంట్, విద్యా కమిటీ చైర్మన్ లు ఏ పను లు చేయకుండా ఎలా డబ్బులు డ్రా చేస్తారని ప్రశ్నించారు..పాఠశాల ఆ వరణంలో భవనాలకై తీసిన పెద్ద గుంతలు ఉండడంవల్ల వర్షాకాలంలో కాలుజారి విద్యార్థులు పడిపోతే ప్రమాదాలు జరిగే అవకాశం ఉం దన్నారు. నాడు నేడు పనులపై రాష్ట్ర ప్రభుత్వం గట్టి చర్యలు తీసు కోవాలని చెబుతున్న అధికార యంత్రంగం పట్టించుకోవడంలో విఫలం చెందిందన్నారు. కనీసం పర్యవేక్షణ లోపం ఉందన్నారు.. అన్ని పాఠశా లలో ప్రారంభమై పూర్తి కావస్తున్న పారుమంచాల పాఠశాలలో ఎందుకు పనులు మొదలు పెట్టలేదని వారు ప్రశ్నించారు ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దష్టి కేంద్రీకరించి చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్య క్రమంలో నాయకులు భాషా,,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

బైజూస్ ఒప్పందం బయటపెట్టండి

(మొదటిపేజీ తరువాయి)

స్టాండర్డ్ ప్రోటోకాల్ ను వైసీపీ ప్రభుత్వం పాటించిందా ? ఎన్ని కంపెనీలు టెండర్లలో పాల్గొన్నాయి ? ఎవరెవరు షార్ట్ లిస్ట్ అయ్యారు. ఈ వివరాలన్నీ పబ్లిక్ డోమైన్‌లో ఉన్నాయా ? అని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. వీటిపై వైసీపీ గవర్నమెంట్ స్పందించాలన్నారు. తన ట్వీట్‌లో పవన్ కల్యాణ్.. బైజూస్ ఎలా కుప్పకూలిపోయిందో వివరించే న్యూస్ ఆర్టికల్ లింక్ ను కూడా ఇచ్చారు. ట్యాబ్స్ మంచివే కానీ.. స్కూళ్లలో టాయిలెట్స్ ను ముందుగా నిర్మించాలన్నారు. యాప్స్ ఓ చాయిసేనని.. కానీ టీచర్లు మాత్రం ఖచ్చితంగా ఉండాలని పవన్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. కరోనా సమయంలో బైజూస్ ఆన్ లైన్ క్లాసులకు విపరీతమైన ఆదరణ లభించింది. దీంతో ఆ సంస్థ ఆర్థికంగా అత్యంత విలువైన కంపెనీగా అవతరించింది. అయితే సరైన క్వాలిటీ లేని ఆన్ లైన్ చదువులు.. స్కూళ్ల ప్రారంభం తర్వాత బైజూస్ పై అంతా పూర్తిగా నమ్మకం పోగొట్టుకున్నారు. దీంతో శరవేగంగా ఆ సంస్థ కూలిపోతోంది. అప్పుల పాలైంది. ఆదాయం కన్నా నాలుగైదు రెట్లు ఎక్కువ నష్టాలు చూపిస్తోంది. బైజూస్ కంటెంట్ పై ఏ మత్రం సానుకూల ఫీడ్ బ్యాక్ లేకపోయినప్పటికీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆ కంపెనీతో కనీసం రూ. ఏడు వందల కోట్ల రూపాయల ఒప్పందం చేసుకున్నారు. ఎనిమిదో తరగతి ఆపైన ఉండే విద్యార్థులకు బైజూస్ కంటెంట్ తో ఉచితంగా ట్యాబ్స్ పంపిణ చేస్తామని ఒప్పందం చేసుకున్నారు. అయితే అంతా ట్యాబ్స్ ఖర్చేనని.. కంటెంట్ ఉచితంగా ఇస్తున్నారని ప్రభుత్వ వాదిస్తోంది. అసలు బైజూస్ తో ఒప్పందం గురించి బయటకు ఏమీ తెలియదు. జీవోలు ఇతర వివరాలు బయటకు రాలేదు. బైజూస్‌కు ఎంత బిల్లులు చెల్లించారన్నదనిపైనా స్పష్టత లేదు. అందుకే పవన్ కల్యాణ్ ఈ వివరాలన్నింటినీ బయట పెట్టాలని డిమాండ్ చేసారు.

ముఖ్యమంత్రులు వెంటనే రాజీనామా చేయాలి

నంద్యాల ప్రతినిధి, జూలై 22, మనం న్యూస్ : ప్రధానమంత్రి, కేంద్ర రె మంత్రి, మణిపూర్ ముఖ్యమంత్రులు వెంటనే రాజీనామా చేయాలని కాంగ్రెస్ సేవాదళ్ మస్తాన్వలి డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్య లౌకిక ఐక్యవేదిక కన్వీనర్ ఎస్ఎండి అబులైస్ అధ్యక్షతన జమాతే ఇస్లామి కార్యాలయంలో జరిగిన ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీల, రౌండ్ టేబుల్ సమావేశంలో మణిపూర్లో క్రైస్తవుల పై,మహిళల పై జరుగుతున్న, అమానవీయ చర్యలను ముక్తకంఠంతో తీవ్రంగా ఖండించారు. ఈ సమావేశంలో జమాతే ఇస్లామి అమీర్ ఎ జమాత్, అబ్దుల్ సమద్, ఆవాజ్ జిల్లా అధ్యక్షులు మస్తాన్వలి, టిడిపి యువ నాయకులు ఎన్ ఎండి ఫిరోజ్, సిపిఐ జిల్లా కార్యదర్శి బాబా ఫకద్దిన్, కాంగ్రెస్ సేవాదళ్ మస్తాన్, ప్రతాప్, క్రిస్టియన్ జేఏసీ తెలంగాణ, ఆంధ్ర వ్యవస్థాపక అధ్యక్షులు పాస్టర్ జానయ్య మన్యం, ప్రిన్నలాన్స్ జర్నలిస్టు డా.జి. బాలస్వామి,పాస్టర్ పాల్రాజు, ప్రసాద్ ఆర్టిసి, ప్రభుదాస్, ఐ యూ ఎం ఎల్ అధ్యక్షులు మౌలానా అబ్దుల్ సలాం, జమీయతే ఉలేమా అధ్యక్షులు మౌలానా ఖలీల్ సంగమి, ఆవాజ్ నాయకులు సద్దాం, ఇమాముల సంఘం నాయకులు మౌలానా అబ్దుల్లా, ముల్లా ఖాజా హు స్సేన్, దళిత గిరిజన రాష్ట్ర నాయకులు స్వామి నాయక్,వెల్ఫేర్ పార్టీ నా యకులు అలీం, పి. వి. ముస్తఫా, మహబూబ్బాషా, ఖాదర్ భాషా, ఫయా జ్, అబ్దుల్ మునీర్, జమునా బాబు,మోహన్, ప్రవీణ్ బాబు, కిరణ్ కుమార్ మొదలగు వారు పాల్గొన్నారు.వక్తలు మాట్లాడుతూ మూడు నె లల నుండి మణిపూర్లో 249 క్రైస్తవుల చర్చిలు, 17 దేవాలయాలు, ప లు విద్యాసంస్థలు, వేల ఇల్లు, జాతుల వైరుధ్యం వల్ల నేలమట్టం అవు తున్నా, 120 మంది పౌరులు దాడులలో మరణించినా, అన్ని ప్రభుత్వ వ్యవస్థలు అచేతనమై ఆఖరికి సుప్రీంకోర్టు,''మీరు చర్యలు తీసుకుం టారా లేక మమ్మల్ని చర్యలు తీసుకోమంటారా?'' అని కోప్పడే వరకు మన ప్రధానమంత్రి మౌనం వీడలేదు. ప్రపంచంలోని అన్ని ప్రధాన వార్తాపత్రికల్లో మణిపూర్ లో జరుగుతున్న అఘాయి త్యాల గురించి మొదటి పేజీలో వచ్చేవరకు మన ప్రధానమంత్రి గాని కేంద్ర హోంమంత్రి గాని మణిపూర్ రాష్ట్ర ముఖ్యమంత్రి గానీ ఏమీ జరగనట్లు బయట ప్రపంచానికి ఏమీ తెలియకూడదు అనే ఉద్దేశంతో ఇంటర్నెట్ సేవలను ఆపి క్రైస్తవుల జా తిని ఒక క్రమ పద్ధతిలో నిర్మూలించటానికి మౌనం వహించారు.

ఒక టిన్నర నెలల క్రితం 1000 మంది మతోన్మాదులు ఇద్దరు మహిళలను నగ్నంగా వీధుల వెంట ఊరేగిస్తూ వాళ్లను చెరబడు తున్న వీడియోలు వైరల్ అయి బయటిదేశాలు మన నేతలను దుమ్మెత్తి పోస్తూ ఉంటే మన నాయకులు మౌనం దాల్చడం మన దౌర్భాగ్యం. ఆ ఖరికి నోరు తెరిచిన ప్రధానికి ఇంతటి తీవ్ర విషయం గురించి మాటాడడానికి కేవలం 36 సెకండ్లు కేటాయించడం దేశంలోని మహిళల గౌరవం గురించి ఆయన చిత్తశుద్ధిని తెలియజేస్తున్నది. రాబోయే ఎన్నికలలో ''మొది హటావ్ దేష్ బచావ్'' నినాదం తో ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని అన్నారు. మణి పూర్ ప్రజలకు దేశంలోని మహిళలకు ప్రధానమంత్రి క్షమాపణలు చెప్పి లా అండ్ ఆర్డర్ ను కంట్రోల్ చేయడంలో విఫలమైన వారి డబల్ ఇం జన్ ప్రభుత్వంకు బాధ్యత వహిస్తూ ప్రధానమంత్రి, కేంద్ర రెమంత్రి, మణిపూర్ సీఎం లు రాజీనామా చేయాలని, మహిళలపై ఆకత్యాలకు పాల్పడిన వారికి ఉరిశిక్ష విధించి, భవిష్యత్తులో ఇటువంటి ఆకత్యాలు చేయడానికి ఎవరైనా భయపడేటట్లు శిక్షించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.

ఇంటింటి సర్వేను పరిశీలించిన తహశీల్దార్

గోనెగండ్ల, జూలై 22, (మనం న్యూస్) : మండల కేంద్రమైన గోనెగండ్ల లో శనివారం నాడు ఇంటింటి సర్వే జరుగుతున్న ఓటరు పరిశీలన కార్యక్రమాన్ని మండల తహశీల్దార్ వేణుగోపాల్ పరిశీలించారు. గోనెగండ్ల లోని లక్ష్మి పేట కాలనిలో ఇంటింటి ఓటరు సర్వే జరుగుతుంది. ఈ సందర్భంగా తహశీల్దార్ వేణుగోపాల్ మాట్లాడుతూ ఎలెక్షన్ కమీషన్ ఆదేశాల ప్రకారం పకడ్బందీగా ఓటరీ వెరిఫికేషన్ జరపాలని ప్రతి ఇంటికి బూత్ లెవెల్ అధికారులు వెళ్లి సర్వే చేయాలని, 18 సం,, రాలు నిండిన యువతీ, యువకులు ఓటు ను నమోదు చేసుకోవాలని అలాగే ప్రతి ఓటరు ఇంటి పేరు, ఇంటి నంబర్ మరియు పేర్లు ఏమైనా తప్పులు ఉంటే ఫారం – 8ను ఇచ్చి సరిచేసుకోవాలి అని సూచించారు.బియల్ఓలు ప్రతి ఇంటిని సర్వే చేయాలని వలంటీర్లను తీసుకోరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్వో లు,మల్లికార్జున, కిషోర్ మరియు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రుద్రవరం వాసికి చెన్నై ఐఐటీలో డాక్టరేట్

రుద్రవరం, జులై 22, మనం న్యూస్ : నంద్యాల జిల్లా మండల కేంద్రం రుద్రవరం కుచెందిన గంగిశెట్టి వెంకటేష్ కు చెన్నై ఐ,ఐ,టి లో డాక్టరేట్ పురస్కారం లభించింది. వివరాలకెళితే రుద్రవరం గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకుడు గంగిశెట్టి తిమ్మయ్య రమాదేవి దంపతుల కుమారుడు గంగిశెట్టి వెంకటేష్ చెన్నైలోని ఐ,ఐ,టి మెకానిక్ విభాగంలో పీహెచ్డీ డాక్టర్ రేట్,ను హెచ్ఓ డి.చంద్రమౌళి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ పురస్కారము అందుకున్న విద్యార్థిని పలు వురు గ్రామస్తులు నాయకులు అభినందించారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా 'జగనన్న సురక్ష'

ఓర్వకల్లు, జులై 22, (మనం న్యూస్) : రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్ష పథకం అమలు చేస్తున్నారని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని సచివాలయం వద్ద సర్పంచ్ తోట అనూష ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వైయస్ఆర్సీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. గతంలో ఏ సర్టిఫికెట్లు పొందాలన్నా ప్రజలు రోజుల తరబడి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, ప్రస్తుత సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్లు ఉచితంగా గ్రామాల్లోనే అందజేస్తున్నామన్నారు. అనంతరం ఎమ్మెల్యే ప్రజలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, తహసిల్దార్ శివ ప్రసాద్ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు రంగనాథ్ గౌడ్, ఎంపీపీ తిప్పన్న, ఎస్సై రాజారెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ లోటర్ భాష, ఎంపిటీసీ షాకీరున్నిసా, సింగిల్ విండో చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, స్థానిక నాయకులు శంకర్ రెడ్డి, పిఆర్ ఏఈ రామసుబ్బారెడ్డి, హౌసింగ్ ఏఈ రామయ్య, పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ చూపిన విద్యార్థులకు

- పూర్వ విద్యార్థులు సన్మానం

ప్యాపిలి, జులై 22, మనం న్యూస్ : ప్రతిభావంతులైన విద్యార్థులను సత్కరించడం ప్రస్తుత విద్యార్థులను ప్రోత్సహించడం కోసం 2022 –2023 విద్యా సంవత్సరంలో హుస్సేనాపురం ఉన్నత పాఠశాలలో చక్కటి ప్రతిభ చూపి ప్రథమ ద్వితీయ తతీయ స్థానాలు పొందిన ఎస్తేరు రాణి ,మానస, తేజస్విని లను పూర్వ విద్యార్థుల సంఘం (స) తరుపున ఘన సన్మానం చేశారు. ముగ్గురు విద్యార్థులకు వెండి మెడల్స్తో పాటు శాలువాలతోనూ పూలమాలలతోనూ సత్కరించారు. సా అధ్యక్షులు సుదర్శన్ ప్రముఖ న్యాయవాది నాగభూషణం రెడ్డి ప్రధానోపాధ్యాయులు అన్వర్ భాషా 1981–1982 బ్యాచ్ కు చెందిన నబిరసూల్, శ్రీనివాసరాజు, శ్రీనివాస రెడ్డి, శివ శంకరయ్య ఉపాధ్యాయ బందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది నాగభూషణం రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణ తో విద్య ను అభ్యసించి ఉన్నత స్థాయి కీ ఎదగాలని పిలుపు నిచ్చారు.

జగనన్న సురక్ష కార్యక్రమం.. ప్రజలకు జగనన్న ఇచ్చే వరం

నందికొట్కూరు, జులై 22, (మనం న్యూస్) : జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకు దేవుడిచ్చే వరం కాదు. మన రాష్ట్ర ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చే వరమని నందికొట్కూరు మండలం బిజనవేమల గ్రామ సర్పంచ్ రవి యాదవ్ ఈ సందర్భంగా తెలి యజేశారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రపంచంలో ఎక్కడ జరగనున్నటువంటి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం. మన మందరం సంతోషించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. శనివారం నాడు ఉదయము నందికొట్కూరు. బిజనవేమల గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నందికొట్కూరు తాసిల్దార్ రమేష్ బాబు. మండల అభివద్ధి అధికారిణీ శోభా రాణి. డిప్యూటీ తాసిల్దార్ సత్యనారాయణ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా 11 రకాల సర్టిఫికెట్లను ప్రజలకు పంపిణీ చేయడం జరుగుతుందని మిగిలిన వారు మళ్ళీ అప్లై చేయాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. రేషన్ కార్డ్. ఆధార్ కార్డ్. మొబైల్ నంబర్లు మార్పు కాని వారు మార్చుకోవచ్చు అన్నారు. మన రాష్ట్ర ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను 21 రోజులు ప్రజలకు వివరించేందుకే మండలంలోని ప్రతి గ్రామానికి ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ రమేష్ బాబు ఈ సందర్భంగా తెలియజేశారు. భారత దేశంలో మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసినటువంటి జగనన్న సురక్ష కార్యక్రమం మన బిజిన వేమల గ్రామం మన మండలంలో మొదటి స్థానంలో ఉండడం గ్రామ కార్యదర్శి. గ్రామ సచివాలయ ఉద్యోగస్తులు.

వాలంటీర్ల కషితోనే ఈరోజు మన గ్రామం మన జిల్లాలో 14వ స్థానంలో ఉండడం హర్షించదగ్గ విషయమని. ముఖ్యంగా చెప్పాలం టే మన గ్రామం మన జిల్లాలలో మొదటి స్థానంలో వచ్చేవరకు మన గ్రామ ప్రజలు మనమందరం గ్రామ ఉద్యోగస్తులతో సహకరించి మన మందరం కషి చేసేందుకు ముందుకు దూసుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామ సర్పంచ్ రవి యాదవ్ ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రజల సహాయ సహకారాలతో ఈరోజు మనమందరం సుఖ సంతోషాలతో మన రాష్ట్ర ప్రియత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కషితో మనమందరం ప్రభుత్వం నుండి వచ్చే జగనన్న సంక్షేమ పథకాలు మన అందరికి అందుతున్నాయని మనం మళ్లీ మన జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చే విధంగా కషి చేద్దాం... ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవీంద్ర గ్రామంలోని వార్డ్ మెంబర్లు గ్రామంలో సిపి నాయకులు ప్రజలు అభిమానులు పార్టీలకతీతంగా అందరూ పాల్గొని జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

సర్పంచ్ ఇంట్లో చిల్లర దొంగతనం

నందికొట్కూర్, జూలై 22, (మనం న్యూస్) : నందికొట్కూరు నియోజకవర్గంలో పేరు ప్రఖ్యాతలుగాంచిన బిజినవేముల గ్రామానికి చెందినటువంటి గొల్ల తిరుపతయ్య పేరు గాంచిన పెద్దమనిషి అతని కుమారుడు బిజినమల వైసిపి యువ నాయకుడు బిజినవేముల గ్రామ సర్పంచ్ రవి యాదవ్ స్వగహంలో గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనం చేసేందుకు ప్రయత్నించడం జరిగిందని తెలిసింది. ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్ రవి యాదవ్ నందికొట్కూరు సిఐ విజయ భాస్కర్. ఎస్సై వెంకటరమణ సమాచారం ఇవ్వడం జరిగింది. తెలుసుకున్న పోలీసులు బిజనవేముల గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో రవి యాదవ్ స్వగహాన్ని పరిశీలించడం జరిగింది. ఫింగర్ ప్రింట్. డాగ్ స్క్వాడ్ వచ్చి గహంలోని పరిసర ప్రాంతాలను పరిశీలించిన నందికొట్కూరు సిఐ విజయ్ భాస్కర్. ఎస్సై వెంకట్ రమణ ఆధ్వర్యంలో సర్పంచ్ రవి యాదవ్ ఇంటిలోని పరిసర ప్రాంతాలను పరిశీలించడం జరిగింది. మొత్తానికి పరిశీలించిన అనంతరం చిల్లర దొంగతనం జరిగిందని పోలీస్ అధికారులు నిర్ధారించారు. ఈ సందర్భంగా రవి యాదవ్ మాటాడుతూ మా ఇంట్లో మా అమ్మ మా నాన్న లేని సమయంలో గుర్తుతెలియని దొంగలు కొద్దిగా చిల్లర దొంగతనం జరిగింది. మా ఇంట్లో ఎలాంటి నష్టం జరగలేదు. బిజినవేముల గ్రామంలో ఉన్నటువంటి నిరుపేద రైతులు ప్రజలు చాలామంది జీవనం కొనసాగిస్తున్నారు. ఎవరైనా సరే ఆడపిల్ల పెళ్లి కోసం బంగారు డబ్బులు తెచ్చుకొని ఇళ్లలో పెట్టుకుంటారు. కావున ఎవరికి ఎలాంటి నష్టం ఎవరికి జరగకూడదనే సంకల్పంతో నేను ఈరోజు పోలీసువారికి విన్నపం కోరుతున్నాను.. గ్రామంలో ఇలాంటి దొంగతనాలు జరగకుండా ప్రత్యేకంగా చర్యలు చేపట్టి మా ఇంట్లో జరిగినటువంటి దొంగతనాన్ని నిర్ధారించి మరి ఇలాంటి దొంగతనం జరగకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని నందికొట్కూరు పోలీసు వారికి కోరడం జరిగిందని తెలియజేశారు.

అభినయ ఆరట్స్ 23వ వార్షిక నాటక మహోత్సవాలు

- కళాకారులకు హనుమాన్ హవార్డ్స్ ప్రధానం
- అభినయ ఆర్ట్స్ అధినేత బి.ఎన్.రెడ్డి

తిరుపతి ప్రెస్ క్లబ్, జూలై 22, మనం న్యూస్ : అభినయ ఆరట్స్ 23 వ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 23 నుంచి నాటక మహోత్సవాలు వారం రోజులు పాటు నిర్వహిస్తున్నామని అలాగేకళాకారులకు హనుమాన్ హవారడ్స్ ప్రధానం చేస్తామనిఅభినయ ఆరట్స్ అధినేత బి. ఎన్. రెడ్డితెలిపారు.స్థానిక టీటీడీ మహతి కళాక్షేత్రం లో ఈనెల 23 నుండి 30 తారీకు వరకు ప్రతి రోజు ఉదయం9 గశీ: నుండి రాత్రి 9.30 నిమిషాల వరకు 23 వార్షికోత్సవశీ సందర్భంగా ఘనంగా నాటక పోటీలు హనుమ అవారడ్స్ కార్యక్రమా లను నిర్వహిస్తున్నట్లు అభినయ ఆరట్స్ అధినేత బి.ఎన్.రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో శనివారం మీడియా ముందు ఆయన మాట్లాడుతూ సాంఘిక నాటికలు , కూచిపూడి , భరతనాట్యం మరియు జానపద బృంద నృత్యం కార్యక్రమాలను ప్రేక్షక దేవుళ్ళు తిలకించి తమను ఆశీర్వదించాలని కోరారు. అలాగే మబ్బు సూర్యనారాయణ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు, కళ్ళు, చెవి వైద్య పరీక్షలతో పాటు వినికిడి యంత్రాలను విద్యార్థుల కు పంపిణీ చేయనున్నారని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మబ్బు సూర్యనారాయణ రెడ్డి , విశ్వం స్కూల్స్ అధినేత విశ్వనాథరెడ్డి , మిమిక్రీ విజయ్ కుమార్ , ఇరముని శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి కల్పించాలి

- గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

ఆదోని, జూలై 22, మనం న్యూస్ : జిల్లాలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేయాలని, పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, స్థానికంగా గ్రామాల్లో ఉన్న మౌలిక సదుపాయాలు రోడ్లు స్మశాన వాటిక తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జూలై 26 నుండి 31 వరకు ఆదోని నుండి కర్నూలు వరకు సిపిఎం పార్టీ చేపట్టిన మహా పాదయాత్ర జయప్రదం చేయాలని కోరుతూ ఆదోని మండలంలో మూడో రోజు జీపు జాత పెద్ద తుంబలం కుప్పగల్లు, బలే కళ్ళు, గనేకల్, పాండవగల్లు, జాలమంచి దొడ్డనకేరి, కొత్తూరు, మాంత్రికి పెసలబండ సుల్తానాపురం కపటి, నాగలాపురం, గ్రామాల్లో కొనసాగింది.ఈ జీప్ జాతాలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కే. లింగన్న మండల కార్యదర్శి వర్గ సభ్యులు బి.వీరారెడ్డి, డి రామాంజనేయులు, శాఖ కార్యదర్శి పాండురంగ, పార్టీ సభ్యులు నరసరెడ్డి, తాయన్న, హనుమంత్ రెడ్డి, స్థానిక నాయకులు హనుమంత్ రెడ్డి, దొడ్డనకేరి కమల్నాత్ ,ఈరన్న కొత్తూరు రంగనాథ్, తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

- పత్తికొండ ఎలక్షన్ రిటర్న్ అధికారి

వెల్దుర్తి, జులై 22, (మనంన్యూస్) : ఎన్నికల సవరణ సర్వే జాబితాకి వెళ్తున్న బిఎల్వోలు వాలంటరీలను ఎట్టి పరిస్థితుల్లో తమ వెంట తీసుకు వెళ్ళరాదని నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని పత్తికొండ ఎలక్షన్ రిటర్న్ అధికారి ఆర్డీవోమోహన్ దాస్ తెలిపారు. పత్రికలలో వచ్చిన కథనాల ఆధారంగా శనివారం వెల్దుర్తికి చేరుకున్న అయన బిఎల్ఓ తో వాలంటరీ ఉన్నట్లు వచ్చిన వార్త మేరకు విచారణ చేపట్టారు. అనంతరం పూర్తి నివేదికను కలెక్టర్ కిసమర్పిస్తాననిఈ సందర్భంగా తెలుపుతూ ఓట్ల సవరణ వీధులకు బిఎల్వోలు వాలంటరీలను ఎలక్షన్ కమిషన్ కు విరుద్ధంగా వాడకూడదని అన్నారు.

బిఎల్ఓ, వాలంటరీ సస్పెన్షన్ : వెల్దుర్తిలో బిఎల్ ఓ వాలంటరీ విధులు నిర్వహి స్తున్నారు అన్న వార్తల కథనాల మేరకు విచారణ చేపట్టిన కలెక్టర్ బిఎల్ఓ రామకష్ణను, వాలంటరిను విధుల నుంచి తొలగించినట్టు కలెక్టర్ ద్వారాఆదేశాలు జారీ చేసినట్టు ఎమ్మార్వో శివరాముడు తెలిపారు.

టెస్టు క్రికెట్‌కు కొత్త
జీవం పోసింది అతనే..
ఇంగ్లండ్ కోచ్‌పై శ్రీలంక లెజెండ్ ప్రశంసలు

టెస్టు క్రికెట్లో బాజ్‌బాల్ ఆటతో ఇంగ్లండ్ జట్టు కొత్త ఒరవడి సృష్టించిన విషయం తెలిసిందే. ఐదు రోజుల ఆటలో డ్రా కోసం కాకుండా విజయమే లక్ష్యంగా ఆడుతున్న ఇంగ్లండ్ మిగతా జట్లకు ఆదర్శంగా నిలుస్తోంది. కళ తప్పుతున్న టెస్టులకు కొత్త జీవం పోసిన ఆ జట్టు హెడ్కోచ్ బ్రెండన్ మెక్కల్లమ్‌పై శ్రీలంక లెజెండ్ కుమార సంగక్కర ప్రశంసలు కురిపించాడు. సాంప్రదాయ పద్ధతిలో ఆడే ఇంగ్లండ్ జట్టుకు దూకుడు నేర్పి, వాళ్ల ఆట తీరును అతను సమూలంగా మార్చేశాడని సంగక్కర అన్నాడు. 'అప్పటివరకూ వైట్ బాల్ కోచ్‌గా అనుభవం ఉన్న మెక్కల్లమ్.. ఎర్ర బంతితో సరికొత్త ప్రయోగాలు చేస్తున్నాడు. టెస్టులు అంటే సాగతీత ఆట కాదని నిరూపించాలని అనుకున్నాడు. అందుకుని కొత్తరకం బాజ్‌బాల్ ఆటను పరిచయం చేశాడు. దాంతో, సుదీర్ఘ ఫార్మాట్‌ను ఎక్కువ మంది అభిమానులకు దగ్గర చేశాడు' అని సంగక్కర వెల్లడించాడు. న్యూజిలాండ్ ఓపెనర్‌గా మెక్కల్లమ్ ఎన్నో విధ్వంసక ఇన్నింగ్స్‌లు ఆడాడు. ఆ తర్వాత కోల్కతా నైట్ రైడర్స్ ఐపీఎల్ ఆరంభ సీజన్ 2008లోనే శతకం బాదిన అతను 2022లో ఇంగ్లండ్ ప్రధాన కోచ్‌గా బాధ్యతలు చేపట్టాడు. ఆ సమయానికి ఆ జట్టు టెస్టుల్లో వరుస ఓటములను చవిచూస్తోంది. అలాంటి జట్టును ఒక్క ఏడాదిలోనే మెక్కల్లమ్ మార్చేశాడు. తన స్టయిల్ విధ్వంసక ఆటను జట్టుకు ఒంటబట్టించాడు. స్ట్రోక్ ప్లేతో అలరించే బెన్ స్టోక్స్ కెప్టెన్ అయ్యాక అతడి పని మరింత సులువైంది. మెక్కల్లమ్ను అభిమానులు ముద్దుగా 'బాజ్' అని పిలుస్తారు. దాంతో, అతను నేర్పిన ఆటకు 'బాజ్‌బాల్' అనే పేరు ప్రచారంలోకి వచ్చింది. గత ఏడాది నుంచి ఇంగ్లండ్ టెస్టుల్లో అదరగొడుతోంది. పాకిస్థాన్ పర్యటనలో స్టోక్స్ సేన మూడు టెస్టులు నెగ్గి రికార్డు సృష్టించింది. ఆ తర్వాత స్వదేశంలో ఐర్లాండ్‌తో జరిగిన ఏకైక టెస్టులోనూ సంచలన విజయం సాధించింది.

యాషెస్ సిరీస్లోనూ..

ప్రస్తుతం సొంత గడ్డపై జరుగుతున్న యాషెస్ సిరీస్‌లోనూ ఇంగ్లండ్ బాజ్బాల్ ఆటతో ఆకట్టుకుంటోంది. తొలి రెండు టెస్టుల్లో ఓటమి పాలైనప్పటికీ మూడో టెస్టులో అనూహ్యంగా పుంజుకొంది. హ్యారీ బ్రూక్(75) చిరస్మరణీయ ఇన్నింగ్స్ ఆడడంతో సిరీస్లో నిలిచింది.

ఆ సీజన్లో ధోనీ, జడేజాల మధ్య విభేదాలు..
అసలేం జరిగిందంటే..? : రాయుడు

ఐపీఎల్ 2022 సీజన్లో చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్సీ విషయం పెద్ద దుమారం రేపిన విషయం తెలిసిందే. ఎంఎస్ ధోనీ, రవీంద్ర జడేజా మధ్య విభేదాలు వచ్చాయనే వార్తలు అప్పట్లో వైరల్ అయ్యాయి. అయితే.. ఈమధ్యే ఇండియన్ ప్రీమియర్ లీగ్‌కు వీడ్కోలు పలికిన అంబటి రాయుడు మాత్రం ఆ వార్తల్ని ఖండించాడు. ధోనీ, జడ్డూ మధ్య ఎలాంటి విభేదాలు రాలేదని, వాళ్ల మధ్య దూరం పెరిగిందనే వార్తల్లోనూ నిజం లేదని రాయుడు చెప్పాడు. అదంతా మీడియా కల్పిత కథనమే అని అతను తెలిపాడు.

బిహైండ్‌వుడ్స్ టీవీ ఇంటర్వ్యూలో మాట్లాడిన అంబటి రాయుడు.. 'మహీ భాయ్తో జడ్డూ అసంతృప్తితో ఉన్నాడని నేను అనుకోను. అయితే.. ఆ సీజన్లో జడేజా బాధతో ఉండడానికి కారణం ఏంటంటే..? జట్టు ప్రదర్శన ఏమంత బాగా లేకపోవడమే. ఆ ఏడాది మేమంతా స్థాయికి తగ్గట్లు ఆడడంలో విఫలమయ్యాం. అంతేకాదు సీజన్ తర్వాత పక్కటెముకల గాయం కారణంగా జడేజా బ్రేక్ తీసుకున్నాడు. జట్టు వైఫల్యంతో నిరాశ చెందిన అతను మానసిక ప్రశాంతత కోసం విరామం తీసుకున్నాడు. అంతే తప్ప ధోనీతో అతడికి ఎలాంటి విభేదాలు లేవు' అని చెప్పుకొచ్చాడు.

అంతేకాదు సీఎస్కే ఫ్రాంచైజీతో తన అనుబంధం, ధోనీ కెప్టెన్సీ, కీలక ఆటగాడిగా జడేజా ఎదిగిన తీరును అతను వివరించాడు. 'ఈ జట్టును ధోనీ తీర్చిదిద్దాడు. జడేజాను అత్యుత్తమ ఫినిషర్‌గా మార్చాడు. ధోనీ గత10 -12 ఏళ్ల నుంచి జడేజా ఆట మెరుగవ్వడంలో సాయపడుతున్నాడు. ఈసీజన్‌లో చాంపియన్‌గా నిలిచినందుకు చాలా సంతోషంగా ఉంది' అని రాయుడు వెల్లడించాడు.

అంతేకాదు ధోనీ మరోసీజన్ చెన్నై కెప్టెన్గా కొనసాగాలని అతను ఆకాంక్షించాడు. 16వ సీజన్ ఫైనల్లో గుజరాత్ టైటాన్స్‌ను ఓడించి చెన్నై ఐపీఎల్ ట్రోఫీ అందుకుంది. జడేజా(11 నాటౌట్) ఆఖరి రెండు బంతులకు సిక్స్, ఫోర్ బాది జట్టును గెలిపించాడు. దాంతో, ఐపీఎల్ చాంపియన్‌గా రాయుడుకు ఘనమైన వీడ్కోలు లభించింది.

మూడో వన్డే టై.. సూపర్ ఓవర్
ఆడించకుండానే సిరీస్ పంచేశారు

భారత్, బంగ్లాదేశ్ మహిళల జట్ల మధ్య జరిగిన కీలకమైన మూడో వన్డే టైగా ముగిసింది. వర్షం కారణంగా సూపర్ ఓవర్ నిర్వహించకుండానే అంపైర్లు ఇరుజట్లను సంయుక్త విజేతలుగా ప్రకటించారు. అయితే..ఈ మ్యాచ్లో అంపైర్ల తప్పిదాలు టీమిండియా విజయావకాశాల్ని దెబ్బ తీశాయి. బంగ్లాదేశ్ నిర్దేశించిన 225 లక్ష్య ఛేదనలో ఒకవైపు వికెట్లు పడుతున్నా.. హర్లీన్ డియోల్(71), జెమీమా రోడ్రిగ్స్(33 నాటౌట్) జట్టును గెలుపు దిశగా నడిపించారు. విజయానికి ఒక్క పరుగు దూరంలో 225వద్ద టీమిండియా ఆలౌటయ్యింది. దాంతో, ఇరుజట్ల స్కోర్లు సమం అయ్యాయి.

మామూలుగా అయితే.. విజేతను నిర్ణయించేందుకు సూపర్ ఓవర్ పెడతారు. కానీ, వర్షం కారణంగా అంపైర్లు భారత్, బంగ్లా జట్లను సంయుక్త విజేతలుగా అనౌన్స్ చేశారు. కీలక ఇన్నింగ్స్ ఆడిన హర్లీన్ డియోల్కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్', టోర్నీ ఆసాంతం అదరగొట్టిన ఫర్గాన హక్కు 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డులు దక్కాయి.మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లా 4 వికెట్ల

నష్టానికి 225 పరుగులు కొట్టింది. ఓపెనర్ ఫర్గన హక్(107) సెంచరీతో మెరిసింది. వన్డేల్లో శతకం బాదిన తొలి బంగ్లా మహిళా క్రికెటర్గా ఆమె రికార్డు సృష్టించింది. మరో ఓపెనర్ షమిమా సుల్తానా(52) అర్ధ శతకంతో జట్టుకు భారీ స్కోర్ అందించారు. ఆ తర్వాత ఇన్నింగ్స్ మొదలెట్టిన టీమిండియాకు శుభారంభం దక్కలేదు.

మనం సినిమా
manamcinema

భోళా శంకర్ డబ్బింగ్ వర్క్ కంప్లీట్..
తమన్నాతో ఆ సీన్స్ హైలెట్ కానున్నాయట..!

ఇదిలా ఉంటే తాజాగా మిల్కి బ్యూటీ సినిమాకు డబ్బింగ్ పూర్తి చేసుకున్నట్లు మెహర్ రమేష్ వెల్లడించాడు. మిల్కీ బ్యూటీ తమన్నా భోళా శంకర్ సినిమాకు డబ్బింగ్ పార్ట్ కంప్లీట్ చేసుకుందని, ఈ సినిమాలో చిరుకు, తమన్నాకు మధ్య సన్నివేశాలు చాలా వినోదాత్మకంగా ఉంటాయని వెల్లడించాడు. ఈ మేరకు డబ్బింగ్ స్టూడియోలో తమన్నాతో కలిసి దిగిన ఫోటోను పంచుకున్నాడు. ఇక ఇటీవలే మెగాస్టార్ చిరు, కీర్తి సురేష్ డబ్బింగ్ పార్టును కంప్లీట్ చేసుకున్నారు. ఇక రీసెంట్‌గా రిలీజైన మిల్కీ బ్యూటీ సాంగ్ వీళ్ల జోడీ బాగా సెట్ అయిందని పలువురు నెటిజన్లు కామెంట్స్ చేశారు. యాక్షన్ ఎంటర్టైనర్‌గా తెరకెక్కిన ఈ సినిమా తమిళంలో బంపర్ హిట్టయిన వేదాళంకు రీమేక్‌గా తెరకెక్కుతుంది. సిస్టర్ సెంటిమెంట్ ప్రధానంగా సాగే ఈ సినిమాలో కీర్తి సురేష్ చిరుకు చెల్లెలిగా కనిపించనుంది. మిల్కీ బ్యూటీ తమన్నా హీరోయిన్గా నటించింది. ఏకే ఎంటర్టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అనీల్ సుంకర ఈ సినిమాను నిర్మించాడు. సుశాంత్ కీలకపాత్రలో కనిపించనున్నాడు. మూడు వారాలకు పైగా విడుదలకు టైమ్ ఉన్న భోళా శంకర్ చక చక పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి చేసుకుంటుంది. ఓ వైపు బ్యాక్ టు బ్యాక్ అప్డేట్లు ఇస్తూనే.. మరోవైపు డబ్బింగ్ సహా పలు ప్యాచ్ వర్కులను కంప్లీట్ చేసుకుంటుంది. ఇప్పటికే రిలీజైన టీజర్ అభిమానులకు పిచ్చ పిచ్చగా నచ్చేసింది. వింటేజ్ బాస్‌ను చూడబోతున్నామనే ఫీల్‌తో ఉన్నారు. ఓ వైపు మెహర్ రమేష్ టేకింగ్‌పై బోలెడు అనుమానాలున్నా.. చిరుతో సినిమా, పైగా ఆయన అభిమాని కాబట్టి సినిమా అందరినీ సాటిస్‌ఫై చేసే రేంజ్లోనే ఉంటుందని ధీమాగా ఉన్నారు.

ఆ విషయంలో ఎవరూ నాతో పోటీ పడలేరు..
టాలెంట్ బయటపెట్టిన జాన్వీ కపూర్

చరిత్ర అధ్యయనాన్ని తాను ఎంతగానో ఇష్టపడతానని, కాలేజీ రోజుల్లో హిస్టరీ తన ఫేవరేట్ సబ్జెక్ట్ అని చెప్పింది అందాల భామ జాన్వీకపూర్. ఆమె తాజా చిత్రం 'బవాల్' శుక్రవారం ఓటీటీలో విడుదలైంది. చరిత్ర, వర్తమాన అంశాలను కలబోసి దర్శకుడు నితీష్ తివారి ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. నటిగా ఈ సినిమా తనను ఓ మెట్టు ఎక్కించిందని జాన్వీ కపూర్ ఆనందం వ్యక్తం చేసింది. చరిత్ర ప్రస్తావన ఉన్న సినిమాల్లో నటించడం గొప్ప అనుభవమని చెప్పింది. ఆమె మాట్లాడుతూ 'పాఠశాల రోజుల నుంచే హిస్టరీ అంటే చాలా ఇష్టం. చరిత్రకు సంబంధించిన వ్యాస రచన పోటీల్లో నాకు బహుమతులు లభించేవి. మిగతా సబ్జెక్ట్లో నేను సాధారణ స్టూడెంట్నే కానీ హిస్టరీలో మాత్రం నాతో ఎవరూ పోటీ పడలేక పోయేవారు. ప్రపంచ చరిత్రపై నాకు సంపూర్ణమైన అవగాహన ఉంది. 'బవాల్' చిత్రంలో రెండో ప్రపంచ యుద్ధ ప్రస్తావన ఉంటుంది. ఈ సినిమా కోసం 'ఏ మ్యాన్స్ సెర్చ్ ఫర్ మీనింగ్' అనే పుస్తకాన్ని చదివాను. నాజీల కాన్సన్ట్రేషన్ క్యాంపుల్లో యూదులు అనుభవించిన కష్టాలను ఈ పుస్తకం ద్వారా తెలుసుకున్నా. 'బవాల్' సినిమా విషయంలో ఈ పుస్తకం ఎంతగానో ఉపయోగపడింది. భవిష్యత్తులో చారిత్రక కథాంశాల్లో నటించే అవకాశం వస్తే అస్సలు వదులుకోను' అని చెప్పింది. ప్రస్తుతం ఈ భామ తెలుగులో ఎన్టీఆర్ సరసన 'దేవర' చిత్రంలో నటిస్తున్నది.

గుంటూరు కారం నుంచి స్టార్ టెక్నీషియన్ అవుట్?



అప్పుడెప్పుడో ఏడాదినర్ధం క్రితం పూజా కార్యక్రమాలు జరుపుకున్న గుంటూరు కారం ఇప్పటికీ సగం షూటింగ్ను కూడా పూర్తి చేసుకోలేదు. ఆది నుంచి ఈ సినిమాకు ఎదురు దెబ్బలే తగులుతున్నాయి. రెండు షెడ్యూల్స్ తర్వాత ఏకంగా కథనే మార్చారంటే ఇదెక్కడి విడ్డూరం అనిపించింది. ఆ తర్వాత మహేష్బాబు ఫ్యామిలీలో విషాదాలు, వెకేషన్లు ఇలా చూస్తుండగానే నెలలు నెలలు గడిచిపోయాయి. ఎట్టకేలకు ఈ ఏడాది కలిసొచ్చి నిర్విరామంగా షూటింగ్ జరుతుందనగా మళ్లీ థమన్ తప్పుకున్నాడు, పూజా తప్పుకుందని వార్తలతో మరోసారి గుంటూరు కారం హాట్ టాపిక్ అయిపోయింది. ఇప్పటికే ఈ సినిమా సంక్రాంతికి వస్తుందా లేదా అనే డౌట్.. అంతలో ఇలా ఒక్కొక్కరు తప్పుకుంటే ఇక సంక్రాంతి సంగతి దేవుడికే తెలియాలి అనే విధంగా అయిపోయింది. అయితే ఇటీవలే థమన్ ఈ ప్రాజెక్ట్తో ఉన్నట్లు నాగవంశీ క్లారటీ ఇచ్చేశాడు. కానీ పూజా విషయంలో మాత్రం క్లారిటీ లేదు. పూజా కూడా క్రియేటివ్ డిఫెరెన్సెస్ రావడంతో ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకుందని ఆమె సన్నిహితులు చెప్పారు. ఇక ఇప్పుడు ఆమె ప్లేస్ను శ్రీలీల ఆక్యూపై చేసింది. సెకండ్ హీరోయిన్గా ప్రాజెక్ట్లోకి వచ్చిన శ్రీలీల కాస్త మెయిన్ లీడ్గా ఫిక్సయిపోయింది. ఇక శ్రీలీల పాత్ర కాస్త మీనాక్షి చౌదరి చేస్తుంది. ఇక ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమా నుంచి సినిమాటోగ్రాఫర్ పీ.ఎస్ వినోద్ తప్పుకున్నట్లు తెలుస్తుంది. ఇప్పుడు ఆ ప్లేస్లోకి రవి చంద్రన్ వచ్చి చేరాడని ఇన్‌సైడ్ టాక్. ఇలా ఒక్కొక్కరు ఈ సినిమా నుంచి తప్పుకుంటండటంతో మహేష్ ఫ్యాన్స్ టెన్షన్ పడుతున్నారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Akshara Printers, Jana chaitanya Colony, Plot No.47, Tiruchanoor Road, Tirupathi (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.